ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—74003
Office—Three Lines—72126
Reg H. 309.
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం **

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
క్యాబావలీ 24 సెం.మీ. వరకు సెం.మీ. 1కి 3-00
కాంట్రాక్టు 250 సెం.మీ. 12 నెలలకు „ 2-00
కంపెనీ టెండర్లు, కోర్టుకోటేషనులు, „ 4-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు (సర్ ఛార్జీ అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111927

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	3-75	4-25	4-90
మూడు నెలలకు	11-00	13-00	14-50
అర్ధ సంవత్సరానికి	21-50	25-50	28-50
సంవత్సరానికి	42-00	50-00	56-00

వివరాలకు సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్, (ఆం.ప్ర.)

సంపుటి 8 : సంచిక 185 * సికిందరాబాద్ 9—4—1968 మంగళవారం * 6 పేజీలు : 12 పైసలు

ఉత్తరవియత్నామ్‌నుండి సమాధానంఅందినట్టు జాన్సన్ ప్రకటన

సమావేశం ఏర్పాటుకై తక్షణ మే చర్యలు గైకొననున్నట్టు వివరణ

రాయబారుల స్థాయిలో ప్రాథమికచర్చలు నామ్‌పెన్‌లోజరగాలనిహానోయ్‌సూచన

వాషింగ్టన్, ఏప్రిల్ 8 (రాయిటర్. యు.పి.ఐ.)

హానోయ్ నుండి తనకు సమాధానం అందినదని, అమెరికా, ఉత్తర వియత్నామ్ ప్రతినిధుల సమావేశానికి స్థలాన్ని, సమయాన్ని వెంటనే నిర్ణయించేందుకై ఇప్పుడిక చర్యలు గైకొనగలమని అధ్యక్షుడు జాన్సన్ నేడు ప్రకటించారు.

ప్రాథమిక చర్చలకై అమెరికా, ఉత్తర వియత్నామ్ ప్రతినిధుల సమావేశం కాంబోడియా రాజధాని నామ్‌పెన్‌లో లేక ఉభయులకు సమ్మతమైన మరేనగరంలో నైనా జరపడానికి ఉత్తర వియత్నామ్ సంసిద్ధంగా నున్నట్టు హానోయ్ రేడియో నేటి రాత్రి ప్రసారం చేసినదని టోక్యో నుండి యు. పి. ఐ. వార్తా సంస్థ తెలుపుతున్నది.

ఈ సమావేశం రాయబారుల స్థాయిలో జరగాలనిహానోయ్ రేడియో సూచించింది.

వైట్‌హౌస్‌లో అధ్యక్షుడుజాన్సన్ హానోయ్‌నుండిసందేశం అందినట్టుచెప్పారే కాని అందులోని వివరాలను పేర్కొనలేదు.

ప్రాథమిక చర్చలకై ఉభయదేశాల ప్రతినిధులు జెనీవాలో కలుసుకోవాలని ఈనెల 3వతేదీన తాను చేసిన ప్రతిపాదనకు హానోయ్ సమాధాన మిచ్చినదనేది మాత్రం స్పష్టం.

పరిశీలకుల వ్యాఖ్యలు

హానోయ్: వియత్నామ్ శాంతిచర్చలు ఢిల్లీ, రంగూన్‌లలో ఎక్కడైనా సాగించడానికి ఉత్తర వియత్నామ్ సుముఖంగా ఉన్నట్టు ఇక్కడ పరిశీలకులు చెప్పారు.

కాంబోడియారాజధాని నాంపెన్‌లో ఈ చర్చలు జరుపడానికి ఉత్తర వియత్నామ్ సుముఖంగా ఉన్నట్టు దౌత్య వర్గాలద్వారా తొలుత తెలిసినది. అయితే కాంబోడియా, ఉత్తర వియత్నామ్‌కు మిత్రదేశంకాబట్టి అక్కడ చర్చలు జరుపడానికి ప్రెసిడెంట్ జాన్సన్ సుముఖంగా లేరని జెనీవాలో జరగాలని ఆయన సూచించారని తెలిసినది.

ప్రపంచంలోని ఇతర దేశాలతోవార్తా సంబంధాలు ఇతర సమాచార ప్రసార సౌకర్యాల విషయంలో నాంపెన్‌కు జెనీవా మెరుగనీ, నాంపెన్‌లో ఈ సౌకర్యాలు లేవు కాబట్టి నాంపెన్ అనుకూలమైన స్థలంకాదని అమెరికా చెబుతున్నది.

చర్చలుప్రారంభించడానికై విస్తృత విషయమై హానోయ్ ఇంతవరకు అధికారికంగా అమెరికాతో సంప్రదింపులు ప్రారంభించనందుకు ప్రెసిడెంట్ జాన్సన్ నిరుత్సాహం వ్యక్తంచేసారనీ ఉత్తర వియత్నాంపై దాడులను చాలావరకు తగ్గించి శాంతి చర్చలకై ప్రతిపాదనచేసి వారంరోజులు కావస్తున్నా, ఉత్తర వియత్నామ్‌నుండి ఇంతవరకు అధికారికంగా ఎట్టి సమాధానం రానందుకు కూడా ఆయన ఆందోళన ప్రకటించారనీ వాషింగ్టన్‌లో వైట్‌హౌస్ అధికారులు చెప్పారు.

దాడుల పరిధి ఇంకా తగ్గింపు

సైగాన్:

ఉత్తర వియత్నామ్‌పై విమాన దాడుల పరిధిని ఇంకా తగ్గించడాన్ని ప్రెసిడెంట్ జాన్సన్ చర్యలుగైకొన్నారని ఇక్కడ అమెరికా దౌత్యవర్గాల ద్వారా తెలిసినది. నిస్సైనిక మండలం హద్దునుండి 19 వ అక్షాంశరేఖవరకు వెనుకకు తగ్గించినట్టు తెలిసినది.

నిస్సైనిక మండలం ఆవల 225 మైళ్ళ దూరం అనగా 20 వ అక్షాంశ రేఖవరకు అమెరికా విమానాలు ఇటీవల దాడులు సాగించినవి.



ఈ నెల 6వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన శాసనసభల సభాపతుల సమావేశంలో లోక్‌సభ స్పీకర్ శ్రీ ఎన్. సంజీవరెడ్డి ప్రసంగించినప్పటి దృశ్యం

అమెరికా అల్లర్లలో 29 మంది మరణం

మెంఫిస్ ఊరేగింపులో పాల్గొనడానికై వివిధప్రాంతాలనుండి వేలాది నీగ్రోల పయనం

న్యూయార్క్, ఏప్రిల్ 8 (పి.టి.ఐ)

డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ హత్య తరువాత మూడురోజుల నుండి జరిగిన జాతి కల్లోలాలలో నేటిఉదయం వరకు 29మంది మరణించినట్టు పి.టి.ఐ. విలేఖరి సి. రాఘవన్ వ్రాస్తున్నాడు.

తొమ్మిదివేల మందికిపైగా అరెస్టు చేశారని అన్ని ప్రాంతాలలోనూ ప్రజలకు వేలాదిమంది స్థానిక పోలీసులు సహాయపడుతున్నారు.

డాక్టర్ కింగ్ నల్లజాతి కోసం పోరాడుతూ కింగ్ నేటి ఉదయం అట్లాంటా నుండి మెంఫిస్‌కు విమానంలో బయలుదేరారు. మెంఫిస్‌లో సమ్మెచేస్తున్న నాలుగువేల మంది నీగ్రో పారిశుద్ధ్య పనివారల ఊరేగింపునకు ఆయన నాయకత్వం వహిస్తారు. ఈ ఊరేగింపు జరపడానికే డాక్టర్ కింగ్ మెంఫిస్‌కు వెళ్ళారు. అక్కడనే ఆయన హత్య జరిగినది.

హంతకుని తుపాకీగుండుకు బలియైన తమ నాయకుని స్మారక చిహ్నంగా జరిగే ఈ ఊరేగింపులో పాల్గొనడానికి వేలాది మంది నీగ్రోలు బస్సులు, కార్లలో, కాలినడకన కదలిపోతున్నారు.

మెంఫిస్ శ్వేతజాతిమేయర్ "కరుడుగట్టిన దక్షిణాది శ్వేతధోరణి కనబడుతున్నారు నీగ్రోలకు ఇతరులతో సమానంగా చూడడానికి నిరాకరిస్తున్నారు, ఇది కార్మిక వివాదం కాదు" అని నీగ్రో నాయకులు చెప్పారు.

నీగ్రోలతో అంగీకారానికి రావలసినదని మేయర్‌కు నచ్చచెప్పడానికై ప్రెసిడెంట్ జాన్సన్ ఒక మధ్యవర్తిని పంపించారు. కాని ఇ తవరకు ఈ ప్రయత్నం ఫలించినట్టు లేదు.

వాషింగ్టన్‌కు దక్షిణంగా వర్జీనియా రాష్ట్రంలో నున్న రిచ్‌మండ్‌లో కూడా అల్లర్లు జరిగే అవకాశం ఉన్నది ఇక్కడ నీగ్రోల హక్కులకోసం పోరాడుతున్న రాప్ బ్రౌన్‌పై విచారణ జరుగుతున్నది

నెష్‌విల్‌లోని టెన్నెసీ స్టేట్ యూనివర్సిటీ ఆవరణలో విద్యార్థులు సైనిక దళం రిజర్వుఅధికారుల శిక్షణాలయం భవనాన్ని కాలబెట్టారు

వివిధ నగరాలలో ఊరేగింపులు

ఐతే మేరీలాండ్ రాష్ట్రంలో బాల్టిమోర్ నగరంలోను, పెన్సిల్వేనియా రాష్ట్రంలోని పిట్స్‌బర్గ్‌లోను దౌర్జన్య సంఘటనలు విస్తృతంగా వింత వింతాయని కాలా వార్తలు తెలుపుతున్నాయి.

మేరీలాండ్ గవర్నర్ అభ్యర్థనపై, ఫెడరల్ సైనిక దళాలనుండి 2 వేల మంది సైనికులను బాల్టిమోర్ నగరానికి హుటాహుటిగా తరలించారు.

అలబామా రాష్ట్రంలోని మొబైల్ నగరంలో కర్ఫ్యూ ఉత్తర్వు నిబంధనలను ఉల్లంఘించినందుకు, అల్లరి చర్యలకు పాల్పడినందుకు పెక్కుమంది నీగ్రోలతో సహా సుమారు 200 మందిని అరెస్టు చేశారు.

డాక్టర్ కింగ్ హత్యా సంఘటన అనంతరం మూడురోజులు దేశమంతటా చెలరేగిన జాతికల్లోలాలలో మృతుల సంఖ్య 26కు పెరిగినదని అసత్య వార్తలు తెలియచేస్తున్నాయి. ఇంకా పెక్కుమంది మరణించారు. ఐతే, జాతి మనుకి జాతి కల్లోలాలు కారణమా కాదా అనే అంశంపై దర్యాప్తు జరుపుతున్నారు.

వాషింగ్టన్ నగరంలో గత రెండు రోజుల కల్లోల పరిస్థితితో పోల్చినట్టయితే నిన్న ప్రశాంతంగా ఉన్నది.

కర్ఫ్యూ ఉత్తర్వును నిన్న ఉదయం 6-30 గంటలకు ఉపసంహరించారు.

నగరంలోని వివిధ ప్రాంతాలలో పోలీసులుకాక, 11,600 మంది సైనికులు గస్తీ తిరుగుతున్నారు.

జాతికల్లోలాలు ప్రారంభమైన దక్షిణ మిలా నగరంలో నిన్నటివరకు మొత్తం 4186 మందిని అరెస్టు చేసారని పోలీసులు చెప్పారు. నగరంలో మరణించిన వారి సంఖ్య 6.

ఊరేగింపులు

డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్ మృతివట్ల సంతాప సూచకంగా శాంతి (మిగతా 6వ పేజీలో)

చర్చల ద్వారా నదీజలాల వివాదం పరిష్కారానికి యత్నం

లోక్‌సభలో కె.ఎల్.రావు ప్రకటన. తప్పనిసరైతే ట్రిబ్యునల్‌కు నివేదించగలమని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (యు.ఎన్.ఐ)

నీటిపారుదలశాఖకు తగినంతధనాన్ని పార్లమెంటు మంజూరు చేసినట్టయితే దేశంలో సాగుకాగల మొత్తంభూమిలో సగానికి నీటిసరఫరా సాధ్యంఅవుతుందని మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నేడు లోక్‌సభలో చెప్పారు.

తనశాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ ప్రస్తుతం సాగుకాగల భూమిలో ఐదింట ఒక ఎకరానికి మాత్రమే మనం నీరు సరఫరా చేయగలమని డాక్టర్ రావు తెలియజేశారు. 850 కోట్ల రూపాయలు ఖర్చుకాగల వివిధ పథకాలు పూర్తిఅయినతరువాత, మూడింట ఒక ఎకరానికిగాని, రెండింట ఒక ఎకరానికిగాని నీరుసరఫరాచేయడం సాధ్యం అవుతుందని ఆయన చెప్పారు. ఈ పద్దులను తరువాత లోక్‌సభ మంజూరు చేసినది.

నీటి పారుదల విషయాల పరిశీలనా సంఘం

నీటిపారుదల అవకాశాలను అంచనా వేయడానికి, మరింత భూమికి నీరు సరఫరాకు మార్గాలు అన్వేషించడానికి ఒకసంఘాన్ని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినదని డాక్టర్ రావు చెప్పారు. ఈ కమిషన్ సభ్యులపేర్లను, పరిశీలనాంశాలను త్వరలోనే ప్రకటిస్తామని కూడా ఆయన చెప్పారు.

నర్మదా నదీజలాల పంపిణీ వివాదం పరిష్కారానికి త్వరలోనే పథకాన్ని గట్టి చర్య గైకొంటామని ఆయన చెప్పారు.

కృష్ణా గోదావరీ నదీజలాల పంపిణీ వివాదాన్ని ప్రధాని పరిశీలిస్తున్నారని, త్వరలోనే సామరస్య పూర్వకంగా పరిష్కారం చేసుకోవడానికి అంగీకారం కుదరవచ్చునని ఆయన చెప్పారు.

"ఆంధ్రకే నష్టం"

ఎగువ కృష్ణా ప్రాజెక్టు విషయంలో తాను పక్షపాతవైఖరి ప్రదర్శించినట్టు శ్రీ ఎన్. ఎమ్. కృష్ణ (పి. ఎస్. పి.) చేసిన ఆరోపణను డాక్టర్ రావు ఖండించారు. దీనికి విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ కంటె ఈ ప్రాజెక్టులో మైసూరు, మహా (మిగతా 4వ పేజీలో)

పంజాబ్ కౌన్సిల్ ఎన్నికలలోకాంగ్రెస్ పరాజయం

చండీగఢ్ ఏప్రిల్ 8 (యు.ఎన్.ఐ)

పంజాబ్ శాసన మండలికి స్థానిక సంస్థల నియోజకవర్గాల నుండి ఐదు స్థానాలకు జరిగిన ఎన్నికలలో నాలుగింటిలో కాంగ్రెస్ ఓడిపోయింది. ఎక్కువ సంఘటన అభ్యర్థులు ఎన్నికైనారు.

సినిమాలను జాతీయం చేయాలని పంజాబ్ ముఖ్యమంత్రి సంకల్పం

చండీగఢ్, ఏప్రిల్ 8 (యు.ఎన్.ఐ)

ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించడానికై సినిమాలను జాతీయం చేయాలని సంకల్పించినట్టు పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ లఛ్ఛమణసింగ్ ప్రకటించారు.

సాధారణభీమా వ్యాపార నియంత్రణకు కొత్త బిల్లు

లోక్‌సభలోఉపప్రధానిమొరార్జీదేశాయిప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (యు. ఎన్. ఐ)

భీమా వ్యాపారం చేసే వారిపై మరింత గట్టి పర్యవేక్షణ, నియంత్రణ అమలు జరపడానికి వీలుకలిగించే భీమా (సవరణ) బిల్లు 1968 ని ఉపప్రధానిశ్రీ మొరార్జీదేశాయి నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

సాధారణ భీమా వ్యాపారాన్ని సక్రమ పద్ధతులపై అభివృద్ధి పరచడం, అవాంఛనీయమైన పద్ధతులను తొలగించడం ఈ బిల్లులక్ష్యాలుగా పేర్కొన్నారు. ఈ సవరణ బిల్లులో ప్రధానాంశాలు ఇవి:

హామీలుకొనడం, వోటింగ్ చేయటం హక్కులపై నిర్బంధాలు, పెట్టుబడులను క్రమబద్ధంచేయడం, ఒక రకంలేదా ఒకటికిమించినరకాల భీమా వ్యాపారం డిపాజిట్‌ను 20 లక్షల రూపాయలకు పెంచడం, కనీస పరపతి ఉండడానికి వీలుగా భీమా వ్యాపారులు వ్యవహరించేలా చూడడం.

భీమా వ్యాపారం కంట్రోలర్ మామూలుగా గాని, హఠాత్తుగా గాని పర్యవేక్షణలు జరపడానికి ఆదేశాలు జారీచేయడానికి, నిర్వాహక మండలిలో డైరెక్టర్లను పరిశీలకులను నియమించడానికి, భీమా వ్యాపార సంస్థలను ఒకటితో మరొకటి విలీనం చేయడానికి ఈ బిల్లు అధికారమిస్తుంది.

కొన్ని సందర్భాలలో భీమా రంగపెన్షనీ వాస్తవగణం చేసుకొనే అధికారం ఈ బిల్లుద్వారా కేంద్ర ప్రభుత్వానికి లభిస్తుంది. భీమా వ్యాపారం కంట్రోలర్ట ప్రీమియం చెల్లిస్తూ క్రమబద్ధం చేయడానికి నిర్ణయించడానికి, ప్రధానాధికారులను నియమించడానికి ముందు అనుమతి ఇవ్వడానికికూడా అధికారం ఉంటుంది. ఒకానొక పరిమితిని మించిన తరువాత వ్యాపార సంస్థకు కావలసిన అవసరాలన్నిటిని పరిశీలించే అవకాశం ప్రభుత్వం ఆమోదించిన సర్వేయర్లకు ఉంటుంది.

శ్రీ ఎస్. ఎమ్. జెనర్జీ (మి. క) ఈ బిల్లు ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించారు భీమా వ్యాపారాన్ని జాతీయం చేస్తామని ప్రభుత్వం లోగడ కాంగ్రెస్ కార్యవర్గానికి చేసిన వాగ్దానానికి ఇది అనుగుణంగా లేదని ఆయన అన్నారు. సాధారణ భీమా వ్యాపారం, బ్యాంకులను జాతీయం చేస్తామని ధైర్యంగా ప్రకటించండి అని ఆయన కోరారు.

శ్రీ జెనర్జీ ఆక్షేపణ చెల్లనేరదని శ్రీ దేశాయి అన్నారు. బ్యాంకులు, సాధారణ భీమా వ్యాపారానికి సంబంధించిన ప్రభుత్వ విభాగాలను అఖిల భారత కాంగ్రెస్ సంఘం ఆమోదించినదని ఆయన చెప్పారు.

తరువాత ఈ బిల్లును ప్రవేశపెట్టడానికి సభ శ్రీ మొరార్జీకి అనుమతి ఇచ్చినది.

నిధులను పెట్టుబడి పెట్టడంగురించి జీవిత భీమా వ్యాపార సంస్థకు వర్తించే నియమాలను సాధారణ భీమా వ్యాపారానికికూడా వర్తింపజేయడానికి ఈ బిల్లులో కొత్తగా 27 (బి) సెక్షన్ ద్వారా అవకాశం కల్పించారు. సాధారణ భీమా వ్యాపార సంస్థలు వాటి నిధులను ప్రభుత్వం ఆమోదించినవిధంగా మాత్రమే పెట్టుబడిపెట్టాలని, నిధులలో 25 శాతం వరకు మాత్రం తమ ఇష్టం వచ్చిన విధంగా పెట్టుబడి పెట్టవచ్చునని ఈ సెక్షన్ నిర్బంధం విధిస్తున్నది.

ఈ సెక్షన్‌ను అమలు జరుపుతున్నదీ, లేనిదీ పరిశీలించే అధికారం కంట్రోలర్‌కు ఇచ్చే మరో సెక్షన్‌నుకూడా ఈ బిల్లులో చేర్చారు.

సాధారణ భీమా వ్యాపార సంస్థలు వాటి ఉద్యోగులకు చెల్లించే గరిష్ఠ బోనస్ పరిమితిని నిర్ణయించడానికి కేంద్ర ప్రభుత్వానికి గల అధికారాలను తొలగించి పారిశ్రామిక ట్రిబ్యునల్స్‌కు అప్పగించారు. 1960 లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా ఈ మార్పు చేశారు.

పార్వతీపురం గిరిజన ప్రాంతాలలో 580 మంది అరెస్టు : ఐ. జి. పి. వివరణ

హైదరాబాదు, ఏప్రిల్ 8 (పి.టి.ఐ., యు.ఎన్.ఐ)

శ్రీకాకుళంజిల్లా గిరిజన ప్రాంతాలలో గత కొన్నివారాలలో జరిగిన వివిధ దౌర్జన్య సంఘటనలను పురస్కరించుకొని సుమారు 500మందిని అరెస్టు చేశారని అధికారులు నేడిక్కడ తెలిపారు.

ఒరిస్సా సరిహద్దులోని ఈ జిల్లాలో గిరిజన ప్రజలలో అలజడిని గురించి కొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. ఆయుధాలకోసంపార్వతీపురంతాలూకా మారుమూల గిరిజన గ్రామాలపై పోలీసులు దాడులు జరిపి పలువురిని అరెస్టు చేశారు.

ఏజెన్సీ ప్రాంతాలలో కొండలలో దాచి ఉంచిన నాటు తుపాకులు, విల్లంబులు, బరిసెలు కత్తులను పోలీసులు స్వాధీనపరుచుకొన్నారు.

కొంతకాలం క్రితం అక్కడి సంఘటనల వల్ల వెళ్ళిపోయిన మైదాన ప్రాంతాల వారు తిరిగి తమ స్థలాలకు వస్తున్నారని పోలీసు ఐ. జి. పి శ్రీ శివకుమార్‌లాల్ నేడు తెలిపారు.

ఆ ప్రాంతం అంతటాఇప్పుడుప్రత్యేక సాయుధ పోలీసు దళాల శిబిరాలు ఏర్పాటైనవి.

అతివాద కమ్యూనిస్టుల నాయకత్వాన ఉన్న గిరిజనులను, మైదాన ప్రాంతాలనుండివచ్చి స్థిరపడిన వారికి మధ్య తరచు సంఘర్షణలు సంభవిస్తూ వచ్చిన గిరిజన ప్రాంతాలలో పర్యటించి ఐ.జి.పి. నేడిక్కడికి తిరిగి వచ్చారు.

హత్య, బందిపోటు, వంటి నేరాలపై 580 మంది గిరిజనులను అరెస్టుచేయడం జరిగిందని ఆయన వివరించారు.

సుమారు 70 వేల మంది గిరిజనులు, 30 వేల మంది ఇతరులు ఉన్న ఆ ప్రాంతంలో రాకపోకల సదుపాయాలు బాగా లేవు. ఇతర ప్రాంతాలనుండి వచ్చిన వారు గత రెండు దశాబ్దాల కాలంలో ఇక్కడ స్థిరపడినారు. గత పది సంవత్సరాలలో వ్యవసాయ సమస్యలు (భూమిపై హక్కు) ఆందోళనల ద్వారా గిరిజనులలో కమ్యూనిస్టులప్రాబల్యం పెరిగింది నేడు వారు అతివాద కమ్యూనిస్టుపార్టీలోని తీవ్రవాదుల ప్రభావం క్రింద ఉన్నారు.

శ్రీ సత్యనారాయణ అనే మాజీ ఉపాధ్యాయుడు గిరిజనోద్యమానికి (మిగతా 4వ పేజీలో)

హానోయ్ వీధులలో జన సమ్మర్దం

హానోయ్, ఏప్రిల్ 8 (ఎ. ఎఫ్. పి)

చాలాకాలం తర్వాత మొదటిసారిగా హానోయ్ వీధులలో ప్రజలు నిన్న ఆదివారంనాడు నిర్భయంగా సంచరించారు. మామూలుగా నిర్మానుష్యంగాఉండే వీధులలో నిన్న జన సమ్మర్దం అసాధారణంగా కనిపించినది.

అమెరికన్ బాంబుల దాడుల భయంతో కొంతకాలంగా నగర ప్రజలు ఇతర ప్రాంతాలలో ఉండవలసి వచ్చినది.

జోర్డాన్‌పై తిరిగి ఇజ్రాయెల్ దాడి

అమ్మాన్, ఏప్రిల్ 8 (రాయిటర్)

ఇజ్రాయెల్ సైన్యాలు నేడు యుద్ధ విరమణరేఖదాటి జోర్డాన్ భూభాగంలో ప్రవేశించి ఫిరంగులతో కాల్పులు జరిపాయని ప్రభుత్వం ప్రకటించినది.

ఇజ్రాయెల్ సైమానికదళం విమానాల రక్షణలో హెలికాప్టర్లు దాడిలో పాల్గొన్నాయనీ జోర్డాన్ సైనిక ప్రతినిధి చెప్పారు.

దాడిచేస్తున్నవారి సంఖ్యాబలం వివరాలు ఈప్రతినిధితెలియచేయలేదు కాని జోర్డాన్ సైన్యాలు ప్రతిఘటిస్తున్నాయని, పోరాటం ఇంకా కొనసాగుతూనే ఉన్నదని చెప్పారు.

ఈపోరాటం జోర్డాన్ నదీ ప్రాంతాలలో జరుగుతున్నది.

టెల్‌అవీవ్: జోర్డాన్ నదీతీర ప్రాంతంలో జోర్డాన్, ఇజ్రాయెల్ సైనికులమధ్య నేడు 50నిముషాలసేపు పరిఫిరంగులయుద్ధం జరిగినట్టు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించినది.

ఇజ్రాయెల్‌కు జననష్టమేమీ జరగలేదని ఈసైన్యం ప్రతినిధి చెప్పారు.

స్థానిక కాలమాన ప్రకారం ఉదయం 9-50 గంటలకు జోర్డాన్ స్థావరాలు కాల్పులు ప్రారంభించాయని ఈ ప్రతినిధి అన్నారు.

ఇజ్రాయిల్ ప్రకటన

టెల్‌అవీవ్, ఏప్రిల్ 8 (రాయిటర్)

"సాయుధులైన విధ్వంసక వారులతో పోరాడుతూ తమ పెట్రోలింగ్ సైన్యాలు నేడు జోర్డాన్ సరిహద్దులను దాటి ముందుకు వెళ్ళిపోవలసి వచ్చిందని ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి నేడు ప్రకటించారు. చాలా మందిని వారి అరబ్ ప్రాంతంలో హత మార్చినట్టు ఆయన తెలిపారు.

జూన్‌లో రాష్ట్రపతి ఫ్రాన్స్ పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (పి.టి.ఐ)

రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ వచ్చే జూన్‌నెలలో 4వ తేదీ నుండి ఫ్రాన్సులో పర్యటన జరుపుతారని నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

మద్రాస్‌లో హిందీ చిత్రాల ప్రదర్శన తిరిగి ప్రారంభం

మద్రాస్, ఏప్రిల్ 8 (పి.టి.ఐ)

సుమారు మూడునెలల అనంతరం మద్రాస్ నగరంలో తిరిగి హిందీ చలన చిత్రాల ప్రదర్శన ప్రారంభించారు.

హిందీవ్యతిరేక ఆందోళనలను పురస్కరించుకొని డిసెంబర్ చివరివారంలో హిందీ చలన చిత్రాల ప్రదర్శనను ఆపివేసారు. ఫలితంగా మద్రాసులో తయారైన తమిళ హిందీ చిత్రాల ప్రదర్శనలను థియేటర్లలో నిలిపివేసారు.

హిందీ చిత్రాల ప్రదర్శనలను తిరిగి ప్రారంభించాలని గత వారంలో దక్షిణ భారత ఫిలిమ్ వాణిజ్య మండలి నిర్ణయం గైకొన్నది.

వివాహములకు
సరికొత్తసరుకు—కొత్తకొత్త డిజైన్లలో వచ్చింది
ట్వీడ్, టెరీన్, టెరివూల్, పులన్ సూటింగులు
దేశీయ-విదేశీయ
ఆర్. పెంయోజి
పత్తర్ గట్టి, హైదరాబాద్, ఫోన్: 48769

(B.A.P.)

పంచాంగం

మంగళవారం, ఏప్రిల్ 9

నృపతి శ్రీ చాంద్రమాన కీలక నామసంవత్సర చైత్ర శుక్ల పంచదశి రాత్రి గం. 8–46 నిముల వరకు తదుపరి ద్వాదశి ముగ్ధ రాత్రి (తెల్ల వారుజామున) గం. 5–19 నిముల వరకు తర్వాత పుబ్బ నక్షత్రం సాయంత్రం గం. 5–37 నిముల నుండి గం. 7–11 నిముల వరకు.

దినమంతయూ సర్వసాధారణముగా శుభము.

ఉదయము క్షౌరాదిగల సంబంధ విషయములకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషన్‌కూ, వ్యాపార సంబంధ విషయములకూ, గృహప్రవేశాదులు మార్పులకూ శుభము.

మధ్యాహ్న సాయంసమయములు బహిరంగ సభలకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, స్పెక్యులేషనుకూ, వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ శుభము.

వ్యాపార రంగం:— పెండి బంగారములు యథాతథముగా నుండును. నూనెలు, నూనెగింజలు, ప్రత్తి, జనపనార, స్టాకులు, షేర్లు ధర హెచ్చును.

ఆంధ్రభూమి

మంగళవారం, 9 ఏప్రిల్ 68

ప్రెసిడెంట్ జాన్సన్ పదవీకాలపు చివరిమాసాలు

అమెరికా ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్ పదవీ కాలపు చివరి మాసాలు ఆయనకు కొద్దిపాటి ఉల్లాసాన్నైనా లేకండా చేయడమటుంచి. సంవత్సరాల శ్రమ ఫలితాన్ని అధికార విరమణ ముహూర్తం సమీపమవుతున్న సమయంలో పెగటు చేసిపెట్టినవి. ఒక పరిణామం ఆయన స్వయంగా సృష్టించుకున్నది. రెండవ సంఘటన ఊహాతీతంగా జరిగి ఆయనను యిరుకులో పెట్టింది.

రెండవ అంశాన్ని మొదట పేర్కొనడం అత్యవసరమే కాక, అనివార్యం అనవచ్చు. అమెరికన్ నీగ్రోజాతి నాయకుడైన డాక్టర్ మార్టిన్ లూథర్ కింగ్, శ్వేత చర్మ ధురహంకారియైన ఎవడో కిరాతకుని తుపాకి కాల్పునకు బలిదానమైనాడు. మార్టిన్ లూథర్ కింగ్ కంఠంనుండి దూసుకుపోయిన తుపాకి గుండు, నిజానికి సభ్య ప్రపంచపు హృదయంనుండి దూసుకుపోయింది. అంతటి ఘాతుక చర్య ప్రెసిడెంట్ జాన్సన్‌ను నిశ్చేష్టుడిని చేయడమేకాక, మొత్తం అమెరికా దేశపు సభ్యత్వాన్ని మలినపరచింది. తక్కిన ప్రపంచం విస్తుపోయింది. భౌతికంగా ఎన్ని ఘన విజయాలను సాధించినా, అమెరికన్ రాజకీయాలు తీవ్రమైన రుగ్మతతో బాధపడుతున్నాయనీ, అక్కడి రాజకీయ సంరంభంలో పిస్తోళ్ళు, తుపాకులు, రానురాను ప్రధాన పాత్ర వహిస్తున్నాయనీ నిరూపితమైనది.

హత్యలూ, హింసాపూరిత అమానుష కృత్యాలూ, ఒక్క అమెరికా రాజకీయాలలోనే గోచరిస్తాయని నిర్ణయించడం సత్యదూరం. కారుణ్యానికీ, అహింసాత్మకమైన ఉన్నత ఆదర్శాలకూ కాణాచి అని మనం సర్వదా గర్వపడే మనదేశంలో, దేశ విభజన సమయంలో పైశాచిక ప్రవృత్తి ప్రకోపించింది. అప్పుడు జరిగిన రక్తపాతం దేశీయ చరిత్రకు మాయని మచ్చ.

గాంధీజీని హత్య చేసిన దేశమిది. నిన్న కాక మొన్న శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నికృష్టమైన హత్యకు గురియైనారు. అందువల్ల మన రాజకీయాలు కూడా ధవళధవళితమైనవని ప్రకటించడానికి అవకాశం లేదు.

అనప్పటికీ, చెదురువాటుగా జరిగిన కొద్ది హింసనాలను మినహాయిస్తే, మన రాజకీయరంగంలోనికి మైక్రోఫోనులతోపాటు పిస్తోళ్ళు, రక్తపాతం, సమానమైన హోదాను అందుకున్న స్థితి యింకా రాలేదు.

మార్టిన్ లూథర్ కింగ్, విలక్షణమైన ఆదర్శమూర్తి. ఆయన వయస్సు చూడబోతే యింకా నలభై సంవత్సరాలు నిండలేదు. కాని, అంత పిన్న వయస్సులోనే అచంచలమైన ఆదర్శాలను ఆలంబనగా తీసుకుని అమెరికన్ నీగ్రోలకు మేటి నాయకుడిగా జీవితాన్ని మలచుకున్నారు.

గాంధీజీ ప్రబోధించిన అహింసా సిద్ధాంతం నైతికంగా ఎంత బలవత్తరమైనదో కూలంకషంగా అవగాహన చేసుకుని, అమెరికన్ నీగ్రోల హక్కుల పోరాటాన్ని ఉన్నతమైన నైతిక పథంలో నడిపించడానికి అవిరళకృషి చేశారు. అనగా ఏటి కెదురీదారు. కాని శాంతిపథాన్ని ఎన్నడూ విడనాడలేదు. అమెరికాలో అది ఎంత కష్టమో అభిజ్ఞులకు తెలుసును. ప్రపంచశాంతి సంరక్షణకై ఆయన చేసిన అనవరత కృషికి పిన్న వయస్సులోనే నోబెల్ బహుమతి లభించింది.

అటువంటి అహింసా మూర్తిని శ్వేతచర్మ దురహంకారి ఎవడో కాల్చి చంపివేసేసరికి, అమెరికన్ నీగ్రోల వ్యథాజనిత ఆగ్రహం ఒక్కసారిగా పెల్లుబికి, హింసాకాండ ప్రజ్వరిల్లింది.

ప్రెసిడెంట్ జాన్సన్‌కు యిదొక నిర్హేతుకమైన అగ్నిపరీక్షగా పరిణమించింది.

వియత్నామ్ యుద్ధంలో జాన్సన్ ప్రతిష్ఠ విపరీతంగా దెబ్బతిన్నది. ప్రపంచ రాజ్యాలలో అజేయమనుకున్న అమెరికా వియత్నామ్ వంటి చిన్న దేశంలో పరాభవానికిలోనై ప్రపంచ దేశాల నిరసనకు లోనైంది. "కుజురయూధంబు దోమ కుత్తుక కొచ్చెన్" అనే వానుడి అక్షరాలా నిజమైంది. చివరి క్షణం వరకూ ప్రగల్భాలు పలికిన జాన్సన్, చివరకు దయనీయంగా కంకణ విసర్జనచేసి, తన స్వీయప్రతిష్ఠనూ, పార్టీ ప్రతిష్ఠనూ,— రెండింటినీ మూల్యంగా చెల్లించవలసి వచ్చింది. అంతేగాక, కొద్ది మాసాలలో జరుగనున్న ప్రెసిడెంటు ఎన్నికలలో తాను పాల్గొనబోవడం లేదని ప్రకటించారు.

విధి బలీయమైనది. మాజీ ప్రెసిడెంటు కెన్నెడీ హత్య కారణాన జాన్సన్ ప్రెసిడెంటు కాగల్గారు వియత్నామ్‌యుద్ధ సమస్యకన్న, మార్టిన్ లూథర్ కింగ్ హత్య అమెరికన్ రాజకీయాలను సంక్షుభితం చేసింది. రెండు హత్యల నడుమ జాన్సన్ అధ్యక్ష పదవి కొనసాగింది. చివరి పదవీ మాసాలు ఆయన మనశ్శాంతిని సంక్షుభితం చేసి ఉండాలి. వచ్చే జనవరినాటికి కొంత చిత్తస్వాంతం రావచ్చు. కాని, వ్రణకిణాంకాలు కలకాలం మిగిలిపోతాయి.

జనాభాసమస్య: అంతర్జాతీయ దృక్పథం

మానవుడు గగనవిహారం చేస్తున్న ఈ రోజుల్లో సమస్యలు వేటినైనా ఆయా దేశాల దృష్ట్యాకే కాక అంతర్జాతీయ దృక్పథంనుంచి కూడా పరిశీలించవలసి ఉంటుందని చెపుతారు, అది ఎంతైనా నిజం. జనాభా పెరుగుదల విషయంలో మరీను. ఈ సమస్యకుగల ప్రాధాన్యాన్ని గుర్తించి ప్రపంచఆరోగ్య సంస్థ కుటుంబ నియంత్రణకు సంబంధించి పూర్వాపరాలను తెలుసుకుని తగు సలహాలను పొందడానికనువైన సమాచారాన్ని వివిధ దేశాల ప్రభుత్వాలకు సమకూర్చాలని తీర్మానించింది. జనాభా పెరుగుదల సమస్య అన్నది కేవలం ఆయా దేశాలకు మాత్రమే పరిమితమై లేదు ఈనాడు.

జాతీయ దృక్పథం

జాతీయ దృక్పథం నుంచి పరిశీలించినట్లయితే, జనాభా అనాటికానాడు పెరిగిపోతూండటం మన దేశానికి చాలా గడ్డు సమస్యగా తయారయింది. జనాభా రేటును సాధ్యమైనంత త్వరలో సగానికి తగ్గించే నిమిత్తం సాధనసంపత్తి అంతటినీ సమీకరించుకుంటున్నాము. కుటుంబ నియంత్రణకు సంబంధించి ప్రజలకు తగు సలహాలనివ్వడానికీ, ఇతర రకాల సహాయాన్ని అందచేయడానికీ అవసరమైన యంత్రాంగాన్ని రూపొందించుకున్నాము. ఈ సందర్భంలో కావలసిన వైద్యులనూ, వైద్య సంబంధమైన పనులుచేసే ఇతరసిబ్బందిని తర్ఫీదు చేసుకునేందుకు మరింత ముమ్మరంగా కృషి జరుపుతున్నాము, కుటుంబం చిన్నదిగా ఉండటమే శ్రేయస్కరమన్నసూత్రాన్ని ప్రజలకున్నచోటెప్పి అందుకువారు పూనుకునేట్లు చేయడానికి భారీఎత్తున కార్యక్రమాన్ని చేపట్టడం కూడా జరిగింది.

ఈ సమస్యయావత్తు భారాబ్రహ్మాండమయినది. సున్నిత మయినదికూడాను. వ్యక్తుల వైఖరిలో, మన స్వత్వంలో, ఒకరికీ మరొకరికీ మధ్య నున్న హితసంబంధ బాంధవ్యాలలోనే తగినమార్పు రావడం అవసరమయ్యే సమస్య ఇది. ఈ కార్యక్రమానికి సంబంధించిన కార్యకర్తలు ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని, నేర్పుగా, ఎదుటివారి మనస్సును నొప్పించకుండా పనిపైనంత త్వరలో పని సానుకూలపడేట్లు చూడవలసి ఉంటుంది.

కార్యక్రమ ప్రభావం

జనాభా పెరుగుదల తీరుతెన్నుల మీద అప్పుడే కుటుంబ నియంత్రణ కార్యక్రమ ప్రభావం వ్యక్తమవుతూఉన్నట్లు పరిశీలనవల్ల తేలింది. జననాల రేటు తగ్గుముఖం పట్టే సూచనలు కన్పిస్తున్నాయి

దేశంలో జనాభా సమస్యపట్ల ప్రజలు అంతకంతకు హెచ్చుగా శ్రద్ధాసక్తులు కనబరుస్తూ, సమస్యా పరిష్కారానికి వేర్వేరు సూచనలుకూడా చేస్తూండటాన్ని బట్టి కూడా కుటుంబ నియంత్రణ కార్యక్రమ ప్రభావం సమాజంపై ప్రసరిస్తున్నదని చెప్పవచ్చు.

ఈ వ్యవహారాన్ని ప్రజల ఇష్టాయిష్టాలకు వదలివేయాలని కొందరూ, నిష్కర్షగా గట్టిచర్యలు తీసుకోవాలని మరికొందరూ వాదిస్తూండగా మధ్యేమార్గాన్ని అనుసరించాలని ఇంకా కొందరు అభిప్రాయ పడుతున్నారు.

అంతర్జాతీయ దృక్పథం

అంతర్జాతీయ దృక్పథంనుంచి పరిశీలించినట్లయితే, మిగతా ప్రాచ్యదేశాలలో మోస్తరే మనదేశంలో జనాభా అనాటికానాడు పెరిగిపోతూండటంవేత, శ్రేయోభివృద్ధి కృషి కుంటుపడుతున్నది. ఇక పశ్చిమరాజ్యాలకు సంబంధించినంత వరకు, ఈ జనాభా పెరుగుదలవల్ల, అక్కడి ఉన్నతజీవన ప్రమాణాలకు భంగంకలిగే ప్రమాదం ఏర్పడుతున్నది. అంచేత, కొన్నిదేశాలలో ఇప్పుడున్న ఉన్నత జీవన ప్రమాణాలు పడిపోకుండానూ, ఇతర దేశాలలో జీవన ప్రమాణాలు కూడా ఈ స్థాయిని చేరుకోవటం సాధ్యపడేట్లుగానూ జనాభా సమస్యను పరిష్కరించవలసి ఉన్నదన్నమాట.

విజ్ఞాన శాస్త్ర రంగంలో సాధించిన పురోభివృద్ధి మూలంగానూ, ఇదివరలో కంటె అతివేగంగా రాకపోకలు సాగించడానికీ, రకరకాల సందేశాలు పంపుకోడానికీ సదుపాయాలుఏర్పడటంవల్లనూ ప్రపంచ ప్రజానీకం ఒకరికొకరు ఎంతో చేరువకు వచ్చారీనాడు. ఫలితంగా విభిన్న దేశాలవారు, ప్రజల జీవన ప్రమాణాలలో భారతమ్యాలు ఎంతగానో ఉన్నట్లు గ్రహించారు. ఇందువల్ల పొరుగుదేశాలవారు వెలబుచ్చే ఆకాంక్షలోనూ, అనుసరించే విధానాలలోనూ చెప్పట్టే కార్యక్రమాలలోనూ చెప్పుకోదగిన మార్పు వ్యక్తం కాకుండా లేదు.

పరస్పర సహాయ సహకారాలు

కొన్ని కొన్ని దేశ వాసులలో ఈనాడుఒకవిధమైన అసంతృప్తి వ్యక్తమవుతున్నదీ అంటే, ఆయాదేశాలలో సహజ సంపదలు పరిమితమైనవి కావడమూ, అక్కడి ప్రజలు ఇతర దేశాలలో ఉన్న స్థాయికి తమ జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాలనిఅభిలషించటమూ అందుకు కారణంగా చెప్పుకోవచ్చు. అందుచేత జనాభా, వారికి అందుబాటులోగల సాధన సంపత్తి అన్నవాటిని కేవలం ఆయాదేశాల దృష్ట్యానే కాక యావత్ప్రపంచం దృష్ట్యా పరిశీలించవలసి ఉంటుందన్నమాట. విభిన్న దేశాలలో ఒకదానివైపు గుడ్డి అభిమానం పెంచుకుని ఒప్పందాలు కుదుర్చుకుని ప్రజానీకాలను చెప్పట్టే అమలు జరుపుతూ ఉండటం బట్టి ఈ విషయాన్ని గ్రహించవచ్చు.

వర్ధమాన దేశాలు

విదేశాల ఆధిపత్యంనుంచి విముక్తి పొందిన దేశాలు కొన్ని అభివృద్ధిని సాధించడానికి సాధన సంపత్తి చాలా అవసరంగా ఉన్నట్టున్నది. కాగా, ఈ దేశాలలో ఉత్పత్తి తగ్గిపోకుండానూ, జీవన ప్రమాణాలకు భంగం కలక్కుండానూ చూడడానికై, కాగా అభివృద్ధిచెందిన దేశాలు మిగులుగాఉన్న రకరకాల సాధన సంపత్తిని వర్ధమాన దేశాలకు తరలించవలసి వుంది. అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని సహితం సమకూర్చుటం అవసరం.

అయితే ఈ సాంకేతిక సహాయానికీ, ధన సహాయానికీకూడా పరిమితిఅంటూ లేకపోలేదు.

సహాయానికిగల ప్రాధాన్యం

జనాభా పెరుగుదలను అదుపులో ఉంచవలసిన అవశ్యకతను గుర్తించి యునైటెడ్ నేషన్స్ సర్వ ప్రతినిధి సభ ఈ వ్యవహారంలో సహాయాన్ని అపేక్షించిన వివిధ దేశాలకూ, ఆ దేశాలలో వేర్వేరు ప్రాంతాలకూ, అవసరమైన సేవా సహాయాలను కల్పించవలసిందనీ, పరిశోధనలు జరపడంలో తోడ్పడవలసిందనీ తగు సమాచారాన్ని అందచేయవలసిందనీ, ప్రపంచ సంస్థ జాబితాకు నేర్పేరు ప్రత్యేక సంస్థలను తోడుకూ 1966 డిసెంబర్‌లో ఒక ప్రత్యేక తీర్మానం ఆమోదించింది. ఈ రకమైన సహాయ సహకారాలను కల్పించే సందర్భంలో ఒక్కొక్క దేశంలోనూ, ప్రాంతంలోనూ ఉన్న జనాభా సమస్య ప్రత్యేక లక్షణాలనూ, అందువల్ల ఏర్పడే అవసరాలనూ దృష్టిలో ఉంచుకోవాలనీ కోరింది.

వర్ధమాన దేశాలలో వ్యవసాయమూ పరిశ్రమలూ అభివృద్ధిచెందడానికీ, జనాభా పెరుగుదలను అదుపులో పెట్టడానికీ గాను అంతర్జాతీయ సహాయం లభిస్తూండటం ముదావహం. జనాభా సమస్యను పరిష్కరించడంలో అంతర్జాతీయంగా ఈనాడు కృషి జరుగుతున్నదంటే స్వచ్ఛంద సంస్థలు పహిస్తున్నపాత్రే అందుకు చాలావరకు కారణమనవచ్చు. ఈ సంస్థలు పొదుపు పూనుకుని తొలితరగరం చాలావరకు జరిపిన మీదటనే చాలాదేశాల ప్రభుత్వాలు కార్యక్రమాలను చేపట్టాయి.

భారతదేశం, అంతర్జాతీయ సహాయ సహకారాలను అపేక్షించి స్వీకరించిందికనుక, మనం పనిజరుపుతున్న తీరును ఇక్కడిప్రజలేకాక ప్రపంచంలో ఇతరులుకూడా గమనిస్తూండటానికి అస్కారము ఏర్పడింది. మనం ఇతరులెవరికీ పనజాయిసీ చెప్పబోవలసి వస్తున్నదనికాదు, సమస్యను పరిష్కరించుకోడానికి మనకుగలశక్తీ సామర్థ్యాలే వాటిని పరిధిలో సమస్యను పరిష్కరించుకోడానికి జాగ్రత్తపడుతున్నాము అన్న విముఖ్యకరం కార్యక్రమాన్ని ఏర్పరచగలరూపొందించుకుని అమలు జరుపుతున్నాము, ప్రజలు స్వచ్ఛందంగా పూనుకుని ఎంతవరకు ఈఉద్యమానికి సేయోగనిస్తున్నారు అని విదేశాల వారెందరో గమనించి చూస్తున్నారు. ఈ వ్యవహారం అనుకున్న విధంగా పరిష్కారమవాలి అంటే ప్రజల మద్దతుతత్వంలోనే వైఖరిలోనే, సమ్మతాలలోనే మార్పురావాలి పరిమిత కుటుంబాలు ఇష్టపడే కాలం యావత్తుదేశానికి, ఆమోదయోగ్యమవటానికి శ్రేయస్కరమన్న సంగతి వారు గుర్తించి తదనుగుణంగా నడచుకోవాలి.

ఒకటొకటిగా పాకిస్తాన్‌తో వివిధ వివాదాల పరిష్కారానికి యత్నం

లోక్‌సభలో ఉపప్రధాని మొరార్జీసూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

పాకిస్తాన్‌తో మనకుగల వివాదాలను ఒక సమస్యతరువాత మరొక సమస్యను చేపట్టి పరిష్కరిస్తూ ఇరుదేశాలమధ్య సంబంధాలలో వెలకొనిఉన్న ఉద్రిక్తతను తగ్గించడమే మన ప్రభుత్వం విధానమని ఉపప్రధాని మొరార్జీదేశాయి నేడు లోక్‌సభలో ప్రకటించారు.

రెండుదేశాలమధ్య పెక్కు సమస్యలు ఇంకా అపరిష్కృతంగా ఉన్నాయనీ, ఈ సమస్యలలో కొన్ని అత్యంత ముఖ్యమైనవనీ ఆయన అన్నారు.

"కాశ్మీర్ సమస్యను పరిష్కరించే వరకు ఇతర సమస్యలన్నిటిపై చర్చకు పాకిస్తాన్ నిరాకరిస్తున్న విషయంలో ఒక సమస్య తరువాత మరొక సమస్యపై చర్చలు జరిపి పరిష్కరించడం ద్వారా ఇరుదేశాలమధ్య ఉద్రిక్తత తగ్గించడానికి మనదేశం ప్రయత్నించవచ్చు" అని శ్రీ మొరార్జీదేశాయి అన్నారు.

ఇరుదేశాలమధ్య టెలిఫోన్, టెలిగ్రాఫ్ సంబంధాల విషయమై ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందంపై ఒక సభ్యుడు అడిగిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ మొరార్జీదేశాయి పై విధంగా అన్నారు.

కాశ్మీర్ సమస్యపై ప్రభుత్వ వైఖరి మారలేదనీ, పాకిస్తాన్‌ను బుజ్జగించే ప్రసక్తి అసలే లేదనీ శ్రీ మొరార్జీ అన్నారు.

వరంగల్ జిల్లా హిందీ ప్రచారక మండలి సమావేశం

జనగామ, ఏప్రిల్ 8

వరంగల్ జిల్లా హిందీ ప్రచారక మండలి సర్వసభ్య సమావేశం గతవారం 31వ తేదీ జనగామలో శ్రీ వేదాంతం నరహరిస్వామి అధ్యక్షతను జరిగినది.

మండలి కార్యదర్శి శ్రీ గౌరిపెద్ది రామకృష్ణారావు వార్షిక నివేదికను సమర్పించారు 1966–1967 సంవత్సరపు బడ్జెట్‌ను, 1968–69 సంవత్సరపు బడ్జెట్ ప్రతిపాదనలను సమావేశంలో ఆమోదించారు.

ఆ తర్వాత వచ్చే మూడు సంవత్సరాల కాలానికి మూడవ కార్యవర్గాన్ని ఈ క్రిందివారితో ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు! శ్రీ కళారు మల్లయ్య ఉపాధ్యక్షుడు: శ్రీ వి. నరహరిస్వామి, కార్యదర్శి: శ్రీ గౌరిపెద్ది రామకృష్ణారావు, సహాయ కార్యదర్శులు: శ్రీ కేచా కోటేశ్వరరావు, శ్రీ వి. సూర్యనారాయణరావు, శ్రీ సయ్యద్ అల్వారుల్లా.

కార్యవర్గ సభ్యులుగా మరి కొన్నిమంది మరిదిని ఎన్నుకున్నారు.

దక్షిణ భారత హిందీప్రచార సభకు మండలి ప్రతినిధులుగా శ్రీయుతులు కళారు మల్లయ్య, వై. వెంకట మాల్లయ్య, గౌరిపెద్ది రామకృష్ణారావు వి. లక్ష్మణాచారి, మహమ్మద్ గౌసలను ఎన్నుకున్నారు.

జగిత్యాల కాలేజికి స్థలం విరాళం

నారాయణరావు ఔదార్యానికి కళాశాల కమిటీ అభినందన

జగిత్యాల, ఏప్రిల్ 8

జగిత్యాల కళాశాల పాలకవర్గము కళాశాల భవన నిర్మాణము నిమిత్తము ముప్పయి రెండు ఎకరాల పదుగురుంటల స్థలమును సేకరింప దలచినది. ఈ స్థలపు విలువ 19311 రూపాయలు ఈ మొత్తమును కరీంనగర్ జిల్లా జగిత్యాల తాలూకా ముత్యంపేట వాస్తవ్యులు శ్రీ కొనుగంటి నారాయణరావు (జగిత్యాల నియోజకవర్గపు శాసన సభ్యుడు శ్రీలక్ష్మీనరసింహారావుతండ్రి) కళాశాలకు విరాళముగా నిచ్చుటకు పాలకవర్గమునకు బాగ్దానం చేసారు.

కళాశాల పాలకవర్గము ఇటీవల ఇక్కడ జిల్లా కలెక్టరు శ్రీ ఎల్. మాలకొండయ్య అధ్యక్షతన సమావేశమయి, శ్రీనారాయణరావు ఈ ఔదార్యమును అభినందించుచు, వారి విరాళమును స్వీకరింప నిర్ణయించినది.

నగరంలో పంజాబీ సాంస్కృతికకార్యక్రమం

హైదరాబాద్ ఏప్రిల్ 7

ప్లానింగ్ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి నేడు తేదీ హైదరీ క్లబ్‌లో "పైశాఖీమేలాన్" కార్యక్రమాన్ని ప్రారంభించారు

సర్దార్ గురుముఖ్‌సింగ్ స్వాగతం చెప్పారు మూడు గంటల సేపు జరిగిన ఈ సాంస్కృతిక కార్యక్రమంలో 15 మంది కళాకారులు పాల్గొన్నారు

గుంటూరులో నీటికోసం జనసంఘ ఉద్యమం

గుంటూరు, ఏప్రిల్ 8

గుంటూరులో పేరవి సమీపించేకొలదీ మంచినీటికి విపరీతమైన ఎద్దడి ప్రారంభమైనది. ముఖ్యంగా రామచంద్రపురం అగ్రహారం, ఆనందపేట అగ్రహారం, లాలాపేట, చేత్రా, నగరపాలెం, కిష్టయ్యనగర్ పట్టాభిపురం మొదలగు మెరక ప్రాంతాలలో కుళాయిలద్వారా నీరు సరిగా సరఫరా కావటం లేదు. పురపాలక సంఘ అధికారులు కుళాయిల ద్వారా నీరుపడుదలచేయు కాలం తగ్గింపబడింది. ఈ కొద్దినేపట్లోనే కుటుంబాలకు అవసరమైన నీరు నిల్వచేసుకోవడం ప్రజలకుబద్ధకం యున్నది. అదనపుపట్టణంలో మెరకప్రాంతాలలో సరిగ్గా నీరు సప్లయి చేయకపోవటం వల్ల చెరువువద్ద బోరర్ పెండ్ టాకు నిర్మించవలసినదని నగరం జాగర్త మూడివద్ద బోరర్ పంపింగ్ మిషన్ పెట్టమని, నిర్యుత్ ప్రసారం ఆగిపోవటం పంపింగ్ కుటు అతరాయము కలగకుండా ఆయిల్ ఇంజన్ తీర్పరచమని, చెరువు పైభాగాన చిన్నారును పీకించవలయునని పట్టణ జనసంఘ కార్యదర్శి వనమా పూర్ణచంద్రరావు మునిపల్ చైర్మన్‌ను కోరారు. పట్టణంలో నీటిసరఫరా పరిస్థితి ఏప్రిల్ పదవతేదీలోగా మెరుగుపర్చకపోయిన తాము పౌరసత్యాగ్రహం, ఉద్యమం ప్రారంభించగలమని హెచ్చరించారు.

పాలపొడినుంచి తాజా పాల తయారీకి కొత్త పద్ధతి

హామిల్టన్, ఏప్రిల్ 8

కొత్తరకం పాలు అమెరికాలో బాగా పరిగణన పొందుతున్నాయి. పాలపొడిని కొత్తగా కనిపెట్టిన ఒక పద్ధతి ప్రకారం నీళ్ళు కలిపినట్లయితే తాజాపాలవలె రుచిగా ఉంటాయి. మంచి పుష్టినిస్తాయి.

పాలపొడి చేసే పద్ధతి కొత్తదికాదు. ఈ పద్ధతిని 60 సంవత్సరాల నాడే కనిపెట్టారు. రెండవ ప్రపంచ యుద్ధంలో ఈ పొడిని విస్తారంగా ఉపయోగించారు. అయితే 1940–50 సంవత్సరాల మధ్య ఈ పొడివినియోగం జాగాతగ్గిపోయింది పాత పద్ధతుల ప్రకారం తాజా పాలను పొడిగా తయారుచేసినప్పుడు పాలలో సహజమైన రుచి, వాసన పోతున్నాయి. అందుచేత ఐస్ క్రీండీలు, చాకలెట్లు తయారీలో మాత్రమే ఈ పొడి ఉపయోగిస్తున్నారు.

పాల పొడి వాసన హితవుగా లేకపోవటం వల్లనే ప్రజలు దీన్ని ఉపయోగించ లేకపోతున్నారు.

అప్పుడు అమెరికా వ్యవసాయశాఖవారు పాలపొడి తయారికి ఒక కొత్త పద్ధతి కనిపెట్టారు, దీన్ని ఫోమ్ స్ప్రే డ్రైడ్ మిల్క్ అంటారు. రుచి, వాసనలో తాజా పాలతో ఇది పోటీ చేయగలదని దీనిపై జరిపే ప్రయోగాలవల్ల తేలింది. రిఫ్రిజిరేటరులో ఉంచినట్లయితే ఆరుమాసాలపాటు ఈ పొడి తాజాగానే ఉంటుంది. ఇది చాలా అనుకూలమైన పద్ధతి.

కుటుంబాలలో వయోవృద్ధుల సంరక్షణ కేంద్రంలో పెయిల్లలో వామింగ్టన్ నగర ప్రాంతంలో ఒక హైస్కూలులో ఈ పాలపొడి ఇచ్చి ఫలితాలను పరిశీలించారు. ఈ పాలు తాగినవారిలో చాలా మంది తాజాపాలకు ఈ పాలపొడి పాలకు మధ్య తేడాకనిపెట్టలేకపోయారని ఆహార విషయాల అధికారులు అన్నారు.

ఈ పాలపొడిని వ్యాపార స్థాయిలో ఉత్పత్తి చేసినప్పుడు ఖరీదులో తాజా పాలతో ఇది పోటీ చేయగలదు.

హయాత్‌నగర్ హైస్కూలువార్షికోత్సవం

హయాత్‌నగర్, ఏప్రిల్ 8

హయాత్‌నగర్ జిల్లా పరిషత్ హైస్కూలు వార్షికోత్సవం గత నెల 31వ తేదీ జరిగింది. పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ కె. ప్రభాకరరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

ఉపాధ్యాయిని విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధ్యక్షుడు డాక్టర్ దివాకర్ల వెంకటావధాని ప్రధాన అతిథులుగా విచ్చేశారు, శ్రీ అవధాని పాఠశాల పత్రిక "సుధ"ను ఆవిష్కరించారు. తెలుగుభాషలోని మాధుర్యాన్ని చవిచూపుచూ, సారస్వతలోని అందచందాలను వివరీకరించారు. విశ్వవిద్యాలయస్థాయిలోకూడా తెలుగులోధనాభాషగా చక్కగా ఉపయోగపడగలదని వక్కాణించారు.

తెలుగుకవి శ్రీ సచ్చిదానందమూర్తి "కావ్యలక్షణాలు, కవిత్వం" గురించి ప్రసంగించి, "తిరుపతి వెంకటకవులు" కావ్యం నుండి కొన్ని పద్యాలను వినిపించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ సుదర్శన్ బహుమతులు పంచిపెట్టారు.

సభాప్రారంభంలో తెలుగు పండితుడు శ్రీ సూర్యనారాయణమూర్తి అతిథులకు స్వాగతంచెప్పారు. తరువాత ప్రధానోపాధ్యాయుడు శ్రీ యం. పద్మనాభాచారి పాఠశాల నివేదిక సమర్పించారు.

సాంస్కృతిక కార్యక్రమాల అనంతరం, విద్యార్థిసంఘం అధ్యక్షుడు శ్రీ జి. ఓంరెడ్డి వందనసమర్పణ చేసారు.

ప్రజావాణి

నిజామాబాద్–కాజీపేట రైల్వే లైను నిర్మాణం

ఆర్యా!

నిజామాబాద్ కరీంనగర్ జిల్లాలలో ప్రజలకు ప్రయాణ సౌకర్యములు చాలా తక్కువ ఉన్నవి. ఆర్. టి. సి బస్సులు ఎన్ని హెచ్చింపుచేసి నప్పటికి ప్రయాణీకుల రద్దీ దినదినము ఎక్కువగా ఉన్నది.

పూర్వము నైజాం ప్రభుత్వ కాలములో ఈ మార్గంలో రైల్వేలైను నిర్మించుటకు సర్వేచేయించినారు. మరుకు స్వాతంత్ర్యం వచ్చి 20 సంవత్సరములు గడచినను ఇంతవరకు దీనివిషయం ఎవరూ శ్రద్ధ తీసుకోవడంలేదు.

సామాన్య ప్రజానీకానికి వ్యాపారస్థులకు చాల ఇబ్బందులు కలుగుతున్నవి, ప్రముఖ నాయకులకు అసెంబ్లీ సభ్యులకు ప్రభుత్వఉన్నతాధికారులకు లెక్కలేనన్ని విజ్ఞప్తులు చేశాము. "ఘనచాలేదు నవాయ పడతామని ఎన్నిసార్లో మార్గ విజ్ఞప్తులు" చదివినప్పుడు హాస్యాస్పదమైనదే కాని ఫలితం మాత్రం శూన్యం.

నిజామాబాదు నుండి కరీంనగర్ మీదుగా కాజీపేట వరకు సత్వరంగా రైల్వేలైను నిర్మించి ప్రయాణీకుల బాధలు తొలగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

పెద్దుల గ్రామం
మెటుపల్లి తాలూకా

గూడూరు గంగారాం
జి. గంగేశ్వర్
అంగరి హన్మయ్య

కరీంనగర్‌లో నీటి సల్లాల కొరత

ఆర్యా!

అంచుమీదుగ లక్షణంగా జనాభా కలిగిన కరీంనగర్ పట్టణంలో బాగా చాలని నీటి సల్లాలవల్ల ఎంతో ఇబ్బంది కలుగుతున్నది. పెద్దగా పైకాల్వమున్న ఈ పట్టణం అనేక మైన వీధులతో నిండియున్నది. వీటిల్లో కొన్నింటికి నీటి వసతి కల్పించారు. మరి కొన్నింటికి ఇంతవరకు ఏ సదుపాయం ఏర్పరచలేదు. అందులోకి సగంమంది నీటి సల్లాల కొరతచే ఇబ్బంది పడుతున్నారు.

పైగా ఇళ్ళలోకి సల్లాలు చాలా అన్న చాలా శ్రమపడాలి. అయినా, డబ్బు ఖర్చుఅవడమేతప్ప మరేమీ ఫలితము కలుగదు. రెండు సంవత్సరముల క్రితంనుండి నీరుసరిపోవడంలేదనిగుర్తించి మునిసిపాలిటీవారు మరొక నీళ్ళబావిని నిర్మించ దలిచారు. కాని ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదు.

ముఖ్యంగా ఇలాంటి విపత్కర తరుణంలో పురపాలకసంఘంవారు ఒక పని చేయవలసివుంది. వీధులలో అక్కడక్కడ నీటి సల్లాలను తగినస్థితిలో నుంచ లేకున్నారు. దివారాత్రాలు పైపునుండి అలానే నీరు పోతుంది. కాని ఎవరూ దీన్ని పట్టించుకోవడంలేదు.

ఇప్పుడు వేసవికాలంప్రారంభమైనది. నీటి సదుపాయంలేని ఆశోక్‌నగర్, మంకమ్మతోట, కమానందన్ రోడ్డు ప్రాంతాలలో ఎస్సీ ఇళ్ళట్లు పడుతున్నారు. బజారులోఉన్న సల్లాల పద్ధ జారులుతీర్చి ప్రజలుబాధ వారికి నీరు దొరకదు. ఎందుకనగా సల్లాలలో నీరు వచ్చే సమయం చాలాతక్కువ.

కాబట్టి అధికారులు టాంకీ కట్టి, ప్రజలయోగ క్షేమాలను కాపాడగలరని మా మనవి. బజారులోని సల్లాలను సక్రమంగా నడపగలరని మా విశ్వాసం.

భీమనాత్మి సుదర్శన
కరీంనగర్

* * *

ధర్మాదాయ సంస్థల రాష్ట్ర మహాసభ

ఆర్యా!

రాష్ట్రంలో ధర్మాదాయ సంస్థలు అనేకం నెలకొనివున్నాయి. అయితే ఈ సంస్థల్లో ప్రస్తుతం కొన్ని సంస్థలు మాను మాత్రంగ

రాజస్థాన్ అణువిద్యుచ్ఛక్తి ప్రాజెక్టును త్వరితగతిని నిర్మించడానికి ప్రయత్నం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

కోటాకు సుమారు 48 కిలో మీటర్ల దూరంలో రాణాప్రతాప్ సాగర్ వద్ద, రాజస్థాన్‌కు గర్వకారణమైన ప్రాజెక్టులలో ఒకటైనట్టి, అణువిద్యుచ్ఛక్తి కేంద్రాన్ని నిర్మించటంలో చాలామంది సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లు, పనివారు రాత్రింబవళ్ళు పనిచేస్తున్నారు. ఈ అణువిద్యుచ్ఛక్తి కేంద్ర నిర్మాణం పూర్తయినవుడు ఆ ప్రాంతంలో విద్యుచ్ఛక్తి వనరులు సుమారు 400 మెగావాట్లవరకు పెరగగలవు. ఈ కేంద్ర నిర్మాణానికి 125 రూపాయలు ఖర్చు కాగలదని అంచనా.

విశాలమైన ప్రదేశంలో ఈ కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. 1968 లో ఈ ప్రాంతానికి యంత్రాలు, సిబ్బందిచేరుకునేముందు ఈ ప్రదేశమంతా మురికిగా చూడటానికి అసహ్యంగా వుండేది. ఈ రోజున ఇక్కడ బ్రహ్మాండమైన కట్టడాలు పైకి లేస్తున్నాయి. ప్రస్తుతం ఈ ప్రాంతంలో 1700 మందికిపైగా పనిచేస్తున్నారు. అయితే ఈ కేంద్రం పూర్తిగా పనిచేసే స్థితిలోవున్నవుడు ఈ సంఖ్యకాగా తగ్గగలదు. ఈ కేంద్రాన్ని నిర్వహించే సిబ్బంది కొరకు అధునాతన సౌకర్యాలుగల వసతివాడ ఒకటిశాశ్వత వర్ధతిన నిర్మించ బడుతున్నది.

కెనడామంచి లభించే ఆర్థిక సహాయంతో ఈ అణుకేంద్రం నిర్మించబడుతున్నది. కెనడాలో డౌగ్లస్ పాయింట్ వద్ద పనిచేస్తున్న "కాండు" రకపు యంత్రాగారాన్నొకదాన్ని నిర్మించటానికి గాను అయ్యే ఖర్చునుగురించిదాన్ని నిర్మించటానికగల అవకాశాలగురించి పరిశీలించటానికిగాను యేర్పాటు చేయబడిన భారత-కెనడా సమిష్టి బృందం ఈ ప్రాంతాన్ని ఎన్నిసార్లేసింది. కనీసం 5 కిలోమీటర్ల పైచారంలో జనాభాఒత్తిడి తక్కువగానూ విద్యుచ్ఛక్తి వనరులు తగినమేరగానూ, భూకంపాలు రానట్టివిగానూ, చల్లనినీరు సులభంగా లభ్యమవ్వడివిగానూ-ఇటువంటి అవకాశాలుగల ప్రాంతాలనే సామాన్యంగా అణువిద్యుచ్ఛక్తి యంత్రాగారాలను యేర్పాటుచేయటానికి ఎన్నిక చేస్తారు.

రాజస్థాన్ కేంద్రంలో భారీజలాల నుపయోగించే చల్లపరచే యురేనియం రియాక్టర్లు రెండు వుంటాయి. ఈ రియాక్టర్లు ఒక్కొక్కటి సుమారు 200 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయటానికి సహాయపడుతాయి. వీటిలో మొదటివిభాగం విషయంలో పనిజరుగుతున్నది. రెండోవిభాగంవిషయంలో పని ఇటీవలే ప్రారంభించారు. మొదటి విభాగం 1970లోనూ, రెండో విభాగం 1972లోనూ పనిచేయవారంభిస్తాయని అనుకుంటున్నారు.

ఈ ప్రాజెక్టులో విశేషమేమంటె, దీని నిర్మాణం, దీనిలో యంత్రాల యేర్పాటు, వాటిలో పని ప్రారంభిచటం వాటి నిర్వహణ,-ఈ బాధ్యత లన్నిటినీ అణుశక్తి విషయాల శాఖయే నిర్వహిస్తుంది, ఈ ప్రాజెక్టుకు అవసరమైన సాంకేతిక సిబ్బంది. ట్రాంబె వద్దనున్న భాభా అణు పరిశోధన కేంద్రంలో పని చేస్తున్న సిబ్బందినుంచి గ్రహించటం జరిగింది. ఎటామిక్‌ఎనర్జీఆఫ్ కెనడా లిమిటెడ్, మాంట్రిన్ ఇంజినీరింగ్ కంపెనీ-వివిధ విషయాలలో సహాయివ్వటానికి ఈ రెండు కంపెనీలను నియమించారు.

ప్రథమ విభాగానికిగాను టర్బో-జెనరేటర్, బాయిలర్లు, ఫ్యూయిలింగ్ మెషిన్స్, మోటార్లు, కలాండ్రియా వంటి ప్రధాన పరికరాలను కెనడానుంచి తెప్పించుకున్నప్పటికి, ఇతర పరికరాలను విడిభాగాలను తయారు చేయటానికి గాను స్థానిక పరిశ్రమలను వీలైనంత ఎక్కువగా ఉపయోగించటానికి కృషి చేస్తున్నారు. దేశీయ వనరులను ప్రోత్సహించటానికిగాను, పరికరాలలో కొన్నింటిని ఈ దేశంలోనే తయారు చేయటానికి పథకాలు తయారు చేశారు.

ఈ ప్రాజెక్టుకు కావలసిన కంట్రోల్ పరికరాలలో చాలావాటినీ, దీనిలో పని ప్రారంభించ టానికిగాను ఆరంభంలో కావలసిన ఇంధనంలో సగభాగం భాభా అణు పరిశోధన కేంద్రం సరఫరా చేస్తున్నది. అంతేగాకుండా ఈ కేంద్రం ఈప్రాజెక్టుకుగాను కొన్ని విడిభాగాలను తయారు చేస్తున్నది.

ఈప్రాజెక్టు నిర్మాణంలో అభివృద్ధి పొందిస్తున్న కొలది, ఇటువంటి ఆధునాతన యంత్రాగారాలలో ప్రత్యేకంగా యెదురయ్యే అనేక గురుతర బాధ్యతలను ఇక్కడి సిబ్బంది నిర్వహించ వలసి వస్తున్నది. వీరు ఎంతటి కఠిన బాధ్యతలను నిర్వహించేది గ్రహించటానికి ఇటీవల జరిగిన ఒక సంఘటనను ఉదాహరణగా చూపవచ్చు. 75 టన్నులు బరువుగల బ్రహ్మాండమైన రియాక్టర్ గొట్టాన్నొకదాన్ని ఇటీవల వీరు కాంబ్రాంనుంచి ఈప్రాజెక్టు ప్రాంతానికి రోడ్డుమీద తీసుకురావలసివచ్చింది. ఈగొట్టం సుమారు 8 మీటర్లపొడవు ఉంటుంది. దీనివ్యాసం సుమారు 7 మీటర్లు. ఇటువంటిదాన్ని రోడ్డుమీద తీసుకుపోవటమంటే, అదిచాలా కష్టంతోకూడినపని ప్రత్యేకమైన ట్రేయిలర్ ట్రక్కుపైన దీన్ని తీసుకువెళ్లారు. సుమారు 950 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయవలసి వచ్చింది. మార్గం వంకరటింకరగా వుంది, మరంతో కటకటలాడే నగరవీధులగుండా వెళ్ళవలసి వచ్చింది. ఇందుకుగాను రోడ్లను వెడల్పుచేసి, గట్టిచేశారు. టెలిఫోన్, టెలిగ్రాఫ్ తీగెలను చాలాఎత్తుకు తీసుకువెళ్లారు. మార్గంమీద అడ్డంగావున్న చెట్టుకొమ్మలను కొట్టేశారు. ఈ బాధ్యతలను నిర్వహించటానికిగాను వివిధ రాష్ట్రప్రభుత్వ సంస్థలు కేంద్రప్రభుత్వ సంస్థలమధ్య (విద్యుచ్ఛక్తి బోర్డులు, పబ్లిక్‌వర్క్స్ డిపార్టుమెంటు, తంతి తపాలా శాఖ పోలీసు వంటివి) సహకారం అవసరమైనది. ఈ ప్రయాణం పూర్తిచేయటానికి 17రోజులు పట్టింది, దీంతో దేశంలో రోడ్డురవాణా చరిత్రలోనే నూతన రికార్డు యేర్పడింది.

ఈదేశంలో పనిచేయ ప్రారంభించిన కేంద్రాలలో రాజస్థాన్‌కేంద్రం రెండవది. తారాపూర్‌లోని కేంద్రం మొదటిది. దీని నిర్మాణం దాదాపుపూర్తికావచ్చింది, ఈయేడుఆఖరికి ఇది పనిచేయనారంభిస్తుందని అనుకుంటున్నారు. మూడో కేంద్రాన్ని మద్రాసులోని కల్పాక్కంలో యేర్పాటు చేయాలని నిర్ణయించారు.

రాజస్థాన్‌లోని అణువిద్యుచ్ఛక్తి కేంద్రం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ పాత్ర నిర్వహిస్తుందనటంలో ఎటువంటిసందేహంలేదు. అంతేగాకుండా దేశంలో ముందుముందు ఇటువంటి కేంద్రాలను నిర్మించటానికి, వాటిని నిర్వహించటానికి సిబ్బందికి శిక్షణ ఇవ్వటానికికూడా ఇది సహాయపడుతుంది.

సిద్దిపేట హరిజన హాస్టలు వార్షికోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

సిద్దిపేట, ఏప్రిల్ 8

సిద్దిపేటలోని హరిజన హాస్టలు వార్షికోత్సవము ఈనెల 6వ తేదీన ప్రభుత్వ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రషీద్ అధ్యక్షతన జరిగినది.

హాస్టలు వార్డెన్ శ్రీ కె. రాజయ్య రిపోర్టు చదివారు. ధరలు అధికముగా పెరిగినందున ప్రతివిద్యార్థికి నెలకు ముప్పదిరూపాయలు హాస్టలు చార్జి క్రింద యివ్వవలెననియు, వారికి పైద్య పదుపాయములు కలుగచేయవలెననియు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. సత్యనారాయణ పురపాలక సంఘాధ్యక్షులు, యస్. రాజమల్లయ్య, శ్రీ బి. రామచంద్రం, అడ్వకేటుగార్లు ఉపన్యసించారు.

పోటీలలో పాల్గొనిన విద్యార్థులకు శ్రీ ఎం.ఎ. రషీదు బహుమతులను పంచారు. ఎస్. భూమయ్య వందన సమర్పణతో సభ ముగిసినది.

ఉపాధ్యాయ సంఘం సిద్దిపేట శాఖ ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

సిద్దిపేట, ఏప్రిల్ 8

తేది 4-4-68 రోజున రాష్ట్రోపాధ్యాయ సంఘ సిద్దిపేట శాఖ ఎన్నికలు జరిగినవి. ఈక్రిందివారు నూతన కార్యవర్గసభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నికైనారు:

అధ్యక్షులు: శ్రీ వి. సత్యనారాయణస్వామి ఉపాధ్యక్షులు: శ్రీ ఎమ్.మాధవరావు కార్యదర్శి: శ్రీ ఎస్. వెంకటేశ్వరరెడ్డి సంయుక్తకార్యదర్శి శ్రీ టి. సత్యనారాయణ కోశాధికారి: శ్రీ ఎం. నర్సయ్య. శ్రీ ఎస్. వెంకటేశ్వరరెడ్డి గత సంవత్సర నివేదికను చదివారు. నూతనముగా ఎన్నికైన సభ్యులు శ్రీ ఎం. మాధవరావు శ్రీ ఎం. నర్సయ్య శ్రీ టి. సత్యనారాయణ సంఘము నిర్వహించవలసియున్న కార్యక్రమాలపములను వివరించిరి.

సిద్దిపేటసమితిరాష్ట్రోపాధ్యాయసంఘ అధ్యక్షులు శ్రీసి.రామరెడ్డి ఎన్నికలను నిర్వహించారు.జిల్లాసంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఎం. రాజశేఖరం ఈ ఎన్నికలను పర్యవేక్షించారు.

సూర్యాపేట తాలూకా వతన్‌దార్ల సంఘ ఎన్నికలు

హైదరాబాద్, ఏప్రిల్ 8

సూర్యాపేట తాలూకా గ్రామ వతన్‌దారుల సంఘ ఎన్నికలు ఏప్రిల్ 8 న కేంద్ర కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ కె. నరసింగరావు అధ్వర్యంలో జరిగినవి. సమావేశానికి శ్రీ చకిలం రంగారావు అధ్యక్షత వహించారు. దిగువ వారు కార్యనిర్వాహక వర్గానికి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ కట్టెకోల వెంకటేశ్వరరావు అధ్యక్షుడు, శ్రీ గాదె ప్రకాశరావు ఉపాధ్యక్షుడు, శ్రీ పెదిరెడ్డి కార్యదర్శి, శ్రీ కట్టెకోల రాంరావు సహాయ కార్యదర్శి, శ్రీ ఆరుమూరు పాండురంగారావు కోశాధికారి. శ్రీయుతులు చింతలపూడి సత్యనారాయణ, భీమనపల్లి రాంరావు లాల్ మహమ్మద్, మద్దూరి చలపతిరావు, గండమల్ల లచ్చయ్య (సేత్ సింగ్) బారగండ్ల మల్లయ్య (నీరుడి).

జర్నలిస్టుల వేజ్ అవార్డు చెల్లదనే రిట్‌లకు అనుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (పి.టి.ఐ)

జర్నలిస్టుల వేజ్‌బోర్డు సిఫారుసుల అమలుకు ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు చెల్లనేరదనే వాదనతో ఇండియన్ నేషనల్ ప్రెస్ పి.టి.ఐ తీర్ అర్జున్"కుచెందిన శ్రీ కె. నరేంద్ర దాఖలుచేసిన రిట్ దరఖాస్తులను సుప్రీమ్‌కోర్టు నేడు విచారణకు స్వీకరించింది.

కేంద్ర ప్రభుత్వం,వర్కింగ్ జర్నలిస్టుల అఖిలభారత సమాఖ్య ఈ రిట్ దరఖాస్తులను ప్రతివాదులుగా వ్యతిరేకిస్తున్నాయి.

రిట్ దరఖాస్తులు దాఖలు చేయడంలో నిర్ణీత కాలపరిమితి తదుపరి చేసినందుకు సుప్రీమ్‌కోర్టు ప్రత్యేకానుమతి ఇచ్చింది.

ఈ నెల 26న ఈ దరఖాస్తులపై ప్రాథమిక విచారణ ప్రారంభమౌతుంది.

ఇండియా ఆహార స్వయం సమృద్ధి కృషికి జాన్సన్ ప్రశంస

వాషింగ్టన్, ఏప్రిల్ 8

అమెరికన్ "స్వాతంత్ర్యం కోసం—ఆహార కార్యక్రమంగురించి అమెరికా కాంగ్రెసు (పార్లమెంటు)కు పంపిన వార్షిక నివేదికలో భారతదేశం ఆహారోత్పత్తి విషయంలో స్వయం సమృద్ధి సాధించటానికి జరుపుతున్న కృషిని గురించి ప్రస్తావించారు.

గత బుధవారంనాడు అమెరికా ప్రెసిడెంటు పంపిన ఆ నివేదికలో భారతదేశానికి సంబంధించిన భాగాలివి.

క్రితం రెండుసంవత్సరాలలో పంటలు దెబ్బతినటంచేత భారతదేశం 1967లో అధికాహారోత్పత్తికి అత్యవసర ప్రాధిపదికపై అధిక ప్రాధాన్యం ఇచ్చింది. భారతదేశం అభివృద్ధి పథకాలకు పెడుతున్న ఖర్చులో వ్యవసాయాభివృద్ధికి పెట్టినవ్యయం పెరిగిందంటే ఇదేఅర్థం, రైతులు మేలురకం విత్తనాలను పుష్కలంగా ఎరువులను వాడటంచేత పంటలు బాగా పండినవి, ఈ అవకాశాలను ముందుముందు ఎంతబాగా వినియోగించుకోగలదనేది కాలక్రమేణా గాని తెలియదు. అయితే, మంచి ప్రారంభం మాత్రం జరిగింది.

...ఎరువుల వాడకం అద్భుతంగా జరిగింది. దేశంలో లభించేదానికంటే చాల ఎక్కువగా ఎరువులు కావాలని రైతులు కోరుతున్నారు. ఈ యేడు 20 లక్షల టన్నుల ఎరువులు దేశంలో లభించగలవని అంచనా. 1960-61 నాటి దానికి ఇది ఆరు రెట్లు ఎక్కువ రెండేళ్ళ నాటికి మూడింతలు.

భారత దేశంలో ఉన్న ఎరువుల ఫ్యాక్టరీల సామర్థ్యాన్ని పెంపొందించుకొనటానికి, ఎరువుల ఉత్పత్తి రంగంలో ఇతోధికంగా దేశ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించటానికి ప్రయత్నిస్తున్నారు.

కొత్తరకం విత్తనాలవాడకం భారతదేశంలో అద్భుతంగా పెరిగింది.

దేశంలో పంటలు పండే నేల నిస్తీర్ణంలో నాల్గోవంతుకు అంటే 8 కోట్ల ఎకరాలకు ఈనాడు సేద్యపు నీటి పారుదల సౌకర్యాలు ఉన్నప్పటికీ ఇప్పటికి పంటలు ఋతుపవనాల మీదనే ఎక్కువగా ఆధారపడి ఉంటున్నాయి.

ముందుముందు కొత్త మేలురకం విత్తనాలను, ఎరువులను మరింత సమర్థంగా వినియోగించుకోగలగాలంటే మరింత సమర్థ సేద్యపు నీటిసౌకర్యాలు అవసరం.

పెట్రోలియం ఉత్పత్తుల ధరల నిర్ణయంపై పునః పరిశీలన

లోక్‌సభలో మంత్రి రఘురామయ్య ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (యు.ఎన్.ఐ)

పెట్రోలియమ్ ఉత్పత్తుల ధరలకు సంబంధించిన ప్రస్తుత పద్ధతిలో కొన్ని వ్యత్యాసాలు ఏర్పడిందున ధరల నిర్ణయంపై ప్రభుత్వం పునఃపరిశీలన జరుపుతున్నదని పెట్రోలియమ్‌శాఖ సహాయ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీధీశ్వరకళితా అడిగినప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి పై విధంగా చెప్పారు.

గౌహతిచమురుశుద్ధి కర్మాగారంలో తయారయే ఫర్నెస్ ఆయిల్ గౌహతిలో విక్రయించే ధరకన్న తక్కువ ధరలకు బొంబాయి, కలకత్తావంటి సుదూర ప్రాంతాలలో లభ్యమౌతున్నదని శ్రీ కళితా అంతకుముందు ప్రశ్న వేస్తూ తెలిపారు.

దిగుమతిచేసుకునే సరుకును దృష్టిలో ఉంచుకొని, ధరలనిర్ణయం అనే విధానం ఈ వ్యత్యాసాలకు కారణమని శ్రీరఘురామయ్య జవాబు చెప్పారు.

ఫ్లేర్డ్‌గ్యాస్ నిరుపయోగ మౌతున్నదనే విషయానికి సంబంధించి, ఆయిల్ ఇండియా సంస్థ ఈసమస్యపై వినియోగదారులతో ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తున్నతని మంత్రి తెలియ చేసారు.

అస్సామ్‌లో పెట్రోలియమ్, రసాయనిక పదార్థాల కర్మాగారాలను నెలకొల్పడమనే విషయానికి సంబంధించి, అక్కడ లభించే చమురు, గ్యాసీ వనరులు పెరిగినపుడుఈవిషయం సాధ్యాసాధ్యాల గురించి ప్రభుత్వం పరిశీలన జరుపుతుందని ఆయన చెప్పారు.

గౌహతి చమురుశుద్ధి కర్మాగారం 1967 సంవత్సరంలో 7,11,728 టన్నుల పెట్రోలియమ్ ఉత్పత్తులను తయారు చేసినదని శ్రీరఘురామయ్య పేర్కొన్నారు.

అస్సామ్‌లోని చమురు బావులనుండి 1967 సంవత్సరంలో 28,90,000 టన్నుల క్రూడ్‌ఆయిల్, 7418 లక్షల ఘనపుమీటర్ల సహజవాయువును ఉత్పత్తి చేసారు.

అస్సామ్‌లో ప్రభుత్వ యాజమాన్యం క్రింద రెండవ చమురుశుద్ధి కర్మాగారాన్ని స్థాపించడానికి ప్రభుత్వ విముఖతకు కారణం ఏమిటని శ్రీ హేమ్ బరువా ప్రశ్నించగా, ప్రభుత్వంవిముఖత చూపడం లేదని శ్రీ రఘురామయ్య జవాబు చెప్పారు.

దక్షిణ మధ్య రైల్వే ఫుట్‌బాల్ జట్టు మద్రాస్ పయనం

సికిందరాబాద్, ఏప్రిల్ 8

తిరుచిరాపల్లి, మద్రాసు, తిరుచూరులో జరిగే అఖిలభారత క్రీడలు, ఆటల పోటీలలో పాల్గొనేటందుకుగాను ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ లీగ్ ఛాంపియన్‌లైన దక్షిణ మధ్యరైల్వే ఆటగాళ్ళ జట్టు ఏప్రిల్ 7వ తేదీని మద్రాసుకు పయన మయ్యారు. జానకిరామ్ నాయకత్వంలోవున్న యీ జట్టు నూర్ రత్నం, వేంకటేశన్ ముగ్గురు యువకులు కలియడంతో బలాన్ని పుంజుకుంది.

సికింద్రాబాదును విడిచివెళ్ళేముందు అంతకుముందు ఒలింపియన్ ఆటగాడైన యస్. కె. మొయినుద్దీన్ జట్టులోని ఆటగాళ్ళందరికి శిక్షణయిచ్చారు.దక్షిణ మధ్యరైల్వే క్రీడా సమితి సాధారణ కార్యదర్శి రైల్వే అసిస్టెంటు డివ్యూటి జనరల్ మేనేజరు శ్రీ రతిరామ్‌యి ఆటగాళ్ళ జట్టుకు మేనేజరుగా వెళ్లారు.

ఇతర, ఉపయోగాలకు టెలివిజన్ వినియోగం

న్యూయార్క్, ఏప్రిల్ 8

టెలివిజన్ సెట్టును టి. వి. ప్రసారాలతోపాటు ఇంకా ఇతర ఉపయోగాలకుకూడా వినియోగించటానికి ఉపకరించే ఒక కొత్త పరికరాన్ని అమెరికన్ పరిశోధకులు సృష్టించారు.

టెలివిజన్‌తెరను ఈ పరికరం సహాయంతో మామూలు సినిమా తెరగా ఉపయోగించవచ్చు. స్టిల్ ఫొటోలను దానిమీద చూపవచ్చు. పుస్తకంలోని పేజీలనుకూడా టి. వి. తెరమీద చూపవచ్చు.

ఈ కొత్త పరికరాన్ని ఎలెక్ట్రానిక్ రేడియో రికార్డింగ్ సాధనం అంటున్నారు. ఇదిపెద్దరేడియోసెట్టుసైజులో ఉంటుంది. దీనిని టెలివిజన్ రిసీవర్ పరియల్‌కి కలుపుతారు. దీనిలో ఏడు అంగుళాల కేథోడ్ ట్యూబ్ ఒకటి ఉంటుంది. దీనిలో ఫిల్ముని జనిపితె ఆ ఫిల్ముమీద ఉన్నబొమ్మలు టి. వి. తెరమీద పడతాయి.

మన ఇష్టంవచ్చిన ఫిల్ముని అందులో పెట్టుకొని చూడవచ్చు. లేక ప్రసంగం వినవచ్చు. విద్యాబోధన రంగంలో ఈ సాధనం మంచి ప్రాముఖ్యానికిరావచ్చునమకొంటున్నారు. న్యూఖళీలో చెప్పిన పాఠాలు మళ్ళీ త్రిప్పి వినిపించటానికి ఇది తోడ్పడుతుంది.

పదైనా దృశ్యాన్ని కోరినంతసేపు నిలిపిఉంచిచూడవచ్చు. పుస్తకంలో పేజీలను టి. వి. తెరమీద చూపవచ్చు.

దీనికేథోడ్‌లో చాలపన్నని ఫిల్ము వాడతారు. దీనిని గ్రామఫోనులో రికార్డునుపెట్టినంత సులువుగాపెట్టవచ్చు అయితే 24సంపుటాలఎన్‌సైక్లోపీడియా గ్రంథం మొత్తాన్ని దీనిమీద రికార్డు చేయవచ్చు. 30 నిముషాల రంగుల చిత్రాన్నిగాని. గంటసేపునడిచే తెలుపు నలుపు చిత్రాన్నిగాని దీనిమీద రికార్డు చేయవచ్చు.

కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్‌కంపెనీ పరిశోధన విభాగం పైరెక్టర్ డాక్టర్ పీటర్ సి. గోల్డ్‌మార్క్ నాయకత్వాన అక్కడి పరిశోధన బృందంవారు దీనిని రూపొందించారు. 1940లో ఈయన లాంగ్‌ప్లేయింగు రికార్డును సృష్టించి ఆ రంగంలో విప్లవంవచ్చేలాచేసారు.

ఎల్లందు సమితిలోని రెండు పంచాయతీలలో పన్నుల పూర్తివసూలు

(ఆంధ్రభూమి విలేఖరి)

భద్రాచలం, ఏప్రిల్ 8

ఎల్లందు పంచాయతీ సమితిలోని సుజాతనగర్, పాపకోలు గ్రామ పంచాయతీలు పన్నులను పూర్తిగా వసూలు చేసాయి.

'ఫాక్ట్' ప్రాంతీయ కార్యాలయం

సికింద్రాబాద్, ఏప్రిల్ 8

ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రావెన్కూర్ లిమిటెడ్ (ఎఫ్. ఎ. సి. టి. లేక ఫాక్ట్) ప్రాంతీయ కార్యాలయానికి కంపెనీ మ్‌నేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎమ్. కే. కె. నాయర్ నేడు ప్రారంభోత్సవం చేసారు.

కేరళ, మద్రాసు, మైసూరురాష్ట్రాలకు ఎంతో సాంకేతికపరిజ్ఞానాన్ని అందించిన "ఫాక్ట్" ఆంధ్రప్రదేశ్ కుముఖ్యంగా తెలంగాణాకు సేవచేసే ఉద్దేశ్యంతో హైదరాబాదులో ప్రాంతీయ కార్యాలయాన్ని నెలకొల్పామని శ్రీ నాయర్ తమ ప్రసంగంలో చెప్పారు.

"ఫాక్ట్" కర్మాగారం కేరళ రాష్ట్రంలో అల్వాయి సమీపంగా పెరియార్ నదీతీరంలో ఉన్నది. ప్రభుత్వరంగానికి చెందిన ఈ సంస్థ వ్యవసాయార్థిక అభివృద్ధికి ఎంతగానో కృషిచేసినది.

ప్రాంతీయకార్యాలయంచిరునామా "సపూర్ వాడ" హిల్ ఫోర్ట్ రోడ్, హైదరాబాద్.

1967లో ధరలు 15 శాతం పైగా పెరిగినట్టు వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (యుఎన్ఐ)

1967 సంవత్సరంలో పెరిగినంతగా ధరలు ఇటీవల సంవత్సరాలలోఎన్నడూ పెరగలేదు.

ఆర్థిక శాఖ స్టేట్‌మంత్రి శ్రీ పంత్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పై విషయం తెలియ జేసారు.

టోకుధరల సూచి 1966తోపోలిస్తే 1967 లో 15.3 శాతం పెరుగుదలను సూచించినది.

పంటలు సరిగా పండకపోవడంవల్ల ధాన్యం తదితర వ్యవసాయ సరుకుల ధరలు 25.7 శాతం పెరగడం జరిగినదనీ, ధరల స్థాయి అత్యధికంగా పెరగడానికి ఇది ముఖ్యకారణమని శ్రీ పంత్ వివరించారు.

1967లో బెల్లం ధరలు 127 శాతం పెరిగినవి. 1966 లో 183.8 నుండి 417.5 వరకు 1967లో ధర పెరిగినది.

జనపనార, పేరుసెనగ ధరలు ఆ సంవత్సరంలో కొంత తగ్గినది.

AEI లాంపులు ఎక్కువ కాంతితో దీర్ఘకాలం నిలుస్తాయి!



AEI (ఇండియా) రేంజి

జనరల్ లైటింగు వర్తిమ లాంపులు: 15w నుంచి 1500w వరకు
స్వచ్ఛమైన శేక మంచుపొర మాదిరిది, పిల్వర్ లైటు మరియు పేరైల్.
ఫ్లూరెసెంట్ ట్యూబులు: 2 అడుగులు (20w), 4 అడుగులు (40w).
5 అడుగులు (80w). పిల్వర్ మరియు తటస్థం వెలుగు. తళుకు పేరైల్, పెల్లిక్.
మెర్క్యురీ వేపర్ డిస్చార్జి లాంపులు: 80w నుంచి 400w వరకు
టార్చి & స్థానిక లాంపులు: 2.5v నుంచి 6.2v.
ప్రత్యేక లాంపులు: అలంకరణ, విద్యుదరకం, కాండిల్, సైడ్ మరియు రిఫ్లెక్టోస్టుకు నిర్మాణం

AEI ఎలెక్ట్రికల్ ఇంజనీరింగులో తెలియదగిన పేరు!

ఎసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్
హెడ్ ఆఫీసు: క్రౌన్ హౌస్, 13, రాజేంద్ర నాథ్ ముఖర్జీ రోడ్, కలకత్తా-1
బెంగుళూర్ . బొంబాయి . కోయంబత్తూర్ . హైదరాబాద్ . ఇండోర్ . కాన్పూర్
మద్రాస్ . నాగపూర్ . న్యూఢిల్లీ

7534 TL/A

ఆంధ్రప్రదేశ్: విజయవాడ: ఎమ్. శ్రీనివాసాచార్లు అండ్ కంపెని (హైదరాబాద్): 3465 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్-3; జాలిజాడీలర్లు: శేఖర్ అండ్ రావు కాన్వెంటు వీధి, విజయవాడ: కుసుమహారనాథ్ ఇంజనీరింగ్ కంపెని, స్టేషన్‌రోడ్, నిడదవోలు: సుందరరాజులు అండ్ కంపెని, గాంధీనగర్, (కోపరేటివ్ బ్యాంక్) నెల్లూరు: నాళంరాజారావు, రాజమండ్రి: మోటార్ అండ్ జనరల్ స్టోర్స్ ప్రైవేట్ లిమిటెడ్, బొబ్బిలి: కిసాన్ ఇంజనీరింగ్ కంపెని: జి. ఎస్. టి. రోడ్, ఏలూరు: గాంధీమిల్ స్టోర్స్, విజయనగరం: శ్రీ వెంకటరమణ ఎలక్ట్రికల్స్, బోస్‌రోడ్, తెనాలి: ప్రభాత్ ఏజెన్సీస్ లోసీరోడ్, తెనాలి: శ్రీ రామా మోటార్ అండ్ జనరల్ స్టోర్స్, గాంధీజజారు, అనంతపూర్: వినస్ అండ్ కంపెని, హైరోడ్, చిత్తూరు: భారతీ ఎలక్ట్రిక్ కంపెని; 26-15-9 మెయిన్‌రోడ్, నిజాబపట్నం-1; ప్రదీప్ ఎలక్ట్రిక్ కార్పొరేషన్; రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్; దక్కన్ ఎలక్ట్రిక్ స్టోర్స్, 5-1-756, సుల్తాన్‌బజార్, హైదరాబాద్. సుభాష్ ఎలక్ట్రికల్స్, బషీర్ బాగ్, హైదరాబాద్; కేబిల్‌రీడింగ్ కంపెని, అబిడ్‌రోడ్, హైదరాబాద్; ఈస్టర్న్ ఆంధ్రప్రజన్సీస్, ఫీల్‌ఖాన, హైదరాబాద్.

డ్రైఫాస్ట్

త్వరగా ఆరిపోయే సింథెటిక్ ఎనామిల్

కన్నుమూసి తెరచేంతలో ఆరిపోతుంది

రంగులు చెప్పరాదు కాదుకాని, తళతళలాడే సింథెటిక్ ఎనామిల్ అగు డ్రైఫాస్ట్ చాల త్వరగా ఆరిపోతుంది. అయినా ఎనామిల్ ముక్కలుగా ఊరిపోదు, పీటలు వేయదు, పొరలుగా రాలిపోదు. ఒక మూల పెయింటు వేస్తూంటే, యింకో మూల పాయింటు సర్దుకోవాలన్న చోట్ల, పెయింటు త్వరగా ఆరాలన్న చోట్ల ఉపయోగమునకు డ్రైఫాస్ట్ దివ్యమైనది.

డ్రైఫాస్ట్ 28 ఆకర్షణీయమైన రంగులలో, వీలైన ప్యాకింగులలో లభిస్తోంది. పూర్తి వివరములకు, రంగుల కార్డుకు దయచేసి యీ ఎడ్రసుకు వ్రాయండి.

ఆకర్షణీయమైన పెయింట్లకు
ఖండేల్‌వాల్ పెయింట్లను ఎన్నుకోండి

ఖండేల్‌వాల్ పెయింట్స్

కామ్‌టీ (మహారాష్ట్ర) టెలిఫోన్ నెం. 8204

INTERPUB/KP/2-67 TEL

ఆసియాబ్యాంకు రుణాలు ఇండియాకు అనవసరం

సభ్యరాజ్యాలకు స్పష్టపరచినట్టు మొరార్జీ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (పి. టి. ఐ.)

ఉపప్రధాని, ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ భారతదేశం ఆసియా అభివృద్ధి బ్యాంకునుండి ధనసహాయం తీసుకోవలసిన అవసరం ఉండదని చెప్పినట్టు తెలియవచ్చింది.

ఆసియా అభివృద్ధి బ్యాంకునుండి భారతదేశం అత్యధికంగా 'రుణాలు పుచ్చుకోగలదని అనుమానిస్తున్న సభ్యరాజ్యాలకు తాను ఈ విషయమై హామీ ఇచ్చానని శ్రీ దేశాయి సమావేశంలో చెప్పారని పార్టీ ప్రతినిధి పత్రికా విలేకరులకు చెప్పారు.

'భారత దేశంవంటి పెద్ద దేశానికి ఆసియా బ్యాంకునుండి రుణాలు పుచ్చుకోవడం సమంత ఉపయోగకరంగా ఉండదని, అందుచేత ఆ బ్యాంకునుండి సహాయం పొందవలసిన అగత్యం భారత దేశానికి ఉండదని, శ్రీ మొరార్జీ మనిలా సభతో చెప్పారని పార్టీ ప్రతినిధి తెలియజేశారు.

ఫిలిప్పైన్స్, తాయ్‌లాండ్ మొదలైన దేశాల పర్యటనపై ప్రశ్నలకు సమాధానాలు చెప్తూ ఆసియా అభివృద్ధి బ్యాంకు తొట్టతొలి సమావేశం కాలిఫోర్నియాలో పాల్గొనాలనుకున్నానని శ్రీ మొరార్జీ అన్నారు, భారత దేశం ఈ బ్యాంకును సవ్యమైన సుస్థిరమైన మార్గాలలో నిర్మాణం చేయదలచిందని ఆయన అన్నారు.

సీనియర్ మంత్రి సమావేశాలకు తోడుకునావడంవల్ల సభ్యరాజ్యాలు పాల్గొనాయని కూడా ఆయనచెప్పారు భారతదేశం ఫిలిప్పైన్స్ కుదుర్చుకున్న వాణిజ్య ఒడంబడికను కూడా అక్కడ ప్రజలు హర్షించారని ఆయన తెలిపారు.

తిరుగు ప్రయాణంలో శ్రీ దేశాయి బ్యాంకాక్‌లో ఒకరోజు ఆగి తాయ్‌లాండ్ ప్రధానితోను, విదేశాంగ మంత్రితోను చర్చలు జరిపారు. తాయ్‌లాండ్ భారతదేశాలమధ్య సాంస్కృతిక సమైక్యత ఉందని తాయ్ ప్రధాని అన్నారని కూడా ఆయన చెప్పారు.

పశ్చిమదేశాల్లో బంగారం గిరాకీ పెరుగుదలవల్ల మనకు నష్టంలేదు

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (పి. టి. ఐ)

ప్రపంచ మార్కెట్లలో బంగారం వేలంపెరిగాకానుగోలు జరుగుతున్నందువల్లమనదేశపు ఎగుమతులు దిగుమతులకు భంగం కలుగబోదని ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

బంగారం గిరాకీ పెరుగుదలను పురస్కరించుకొని ప్రభుత్వద్రవ్యనిధానాలను గురించి ఊహాగానాలు చేయడం అనుచితం అని శ్రీ డి. సి. శర్మకు సమాధానంచెబుతూ మంత్రి అన్నారు.

బంగారానికి రెండుతరహాల ధరల పద్ధతి పట్ల హర్షం ప్రకటించడంతో పాటు, ప్రపంచద్రవ్య చలామణి పెంపొందించడానికై అంతర్జాతీయ ద్రవ్యనిధిమండి నిధిసేకరణను ప్రభుత్వం జల పరిచినదని మంత్రి అన్నారు.

పశ్చిమదేశాలలో బంగారం గిరాకీ పెరుగుదలవల్ల మన మార్కెట్లపై ప్రభావం ఉండలేదని మంత్రి అన్నారు. గత నెల ప్రథమార్థంలో బొంబాయిలో బంగారం ధర ఔన్సుకు 67-07 రూపాయలు ద్వితీయార్థంలో 67-72 రూపాయల వద్ద స్థిరంగా ఉన్నదని ఆయన వివరించారు.

బొంబాయి మేయర్‌గా కాంగ్రెస్ అభ్యర్థి కులకర్ణి ఎన్నిక

బొంబాయి, ఏప్రిల్ 8 (పి.టి ఐ)

కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ ఆర్. ఎన్. కులకర్ణి బొంబాయి మేయర్‌గా ఎన్నికైనారు.

శివసేనఅభ్యర్థి డాక్టర్ హేమచంద్ర గుప్తేను ఆయన 28 వోట్లతేడాతో ఓడించారు. కులకర్ణికి 70 వోట్లుకాగా గుప్తేకు 57 వోట్లువచ్చాయి.

బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్‌లోని 140మంది కౌన్సిలర్లలోను 18 మంది వోటింగ్‌లో పాల్గొనలేదు. ఆరుగురు జనసంఘ్ కౌన్సిలర్లు 4నంపూర్ణ మహారాష్ట్ర సమితి కౌన్సిలర్లు ఇద్దరు ముస్లిమ్‌లీగ్ కౌన్సిలర్లు ఒక ఇండిపెండెంట్ కౌన్సిలర్ మొత్తం 18 మంది వోటు చేయలేదు.

కాంగ్రెస్ అభ్యర్థిని మొత్తం సభ్యులలో పరిగ్రా సగంమంది బలపరిచారు.

మేయర్ ఎన్నిక ఫలితాలను ప్రకటించిన వెంటనే ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చున్న శివసేన సభ్యులు కొందరు జనసంఘవ్యతిరేక నినాదాలు చేశారు.

మేయర్‌గా ఇండిపెండెంట్ అభ్యర్థిని నిలబెట్టాలనే తమ మాదనను త్రోసివుచ్చడంతో జనసంఘ్ మేయర్ ఎన్నికలో పాల్గొనడంలేదని ప్రకటించినది.

బొంబాయి కార్పొరేషన్‌లో కాంగ్రెస్‌కు 65 కిపల్లి కన్ పార్టీ 3.2, శివసేనకు 40 పి.ఎస్. పి 18 జనసంఘ్‌కి 6, ఎస్. ఎం. ఎస్‌కు 6 ఇండిపెండెంటుకు 6స్థానాలు లభించాయి.

ఉస్మానియా బి. ఎ. మొదటి సంవత్సరం పరీక్షల వేళలు

హైదరాబాద్, ఏప్రిల్ 8

మేనెలలో జరగనున్న ఉస్మానియా యూనివర్సిటీ బి.ఎ. మొదటి సంవత్సరం (కొత్తపథకం) గణితం, గణాంక వివరాలు, అప్లయిడ్ మేథమెటిక్స్, భూగోళం విషయాలలో పరీక్షలు మే 8, 9, 10,వ తేదీలలో పగలు 3 గంటల నుండి 6గంటల వరకు జరుగుతాయని విశ్వవిద్యాలయపరీక్షాబిభాగం ప్రకటించినది.

ఆంధ్రుల ఆదరాభిమానాలకు పటుంతానుపిళ్ళై ధన్యవాదాలు

హైదరాబాద్, ఏప్రిల్ 8 (పి.టి.ఐ)

ఆంధ్రప్రదేశ్ గవర్నరుగా పదవీ విరమణ చేస్తున్న శ్రీ పట్టం తానుపిళ్ళై నేడిక్కడ విడ్కోలు సందేశమిస్తూ నాలుగేళ్ల పదవీ కాలంలో తనపట్ల చూపిన ఆదరాభిమానాలకు రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

కొంతకాలంగా అస్వస్థులుగా ఉన్న శ్రీ పిళ్లే నేడు రాజభవన్ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ఏర్పాటుచేసిన స్వాగత సభ వేదికమీదికి సహాయకులు తోడ్పడగా వెళ్లి కూర్చోగలిగారు. శ్రీ పిళ్లే వయస్సు 88 సంవత్సరాలు.

ఆంధ్రులలో ఇతర లోపాలు ఎట్లా ఉన్నా, ఆదరాభిమానాలు చూపడంలో మాత్రం అద్వితీయులని శ్రీ పిళ్లే అన్నారు

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని ఆయన ప్రత్యేకంగా కొనియాడారు. ఆయన మితభాషి అని, అయితే ఆయన మితభాషిత్వం కూడా ఎంతో అర్థవహమై ఉంటుందని ఆయన అన్నారు.

ప్రభుత్వ నిర్వహణ చాలా కష్టమైన పనే అయినా శ్రీ బ్రహ్మానందరెడ్డి మాత్రం ఆ పనిని అవలీలగా చేస్తూఎంతగడ్డు సమస్య వచ్చినా పరిష్కారం సులభంగా చేస్తారని ఆయన అన్నారు ఆయన రాష్ట్రానికి ప్రయోజనకరంగా ఉండగలిగిన తక్కాలం ముఖ్యమంత్రి పదవిలో కొనసాగడానికి ఆయన అనుచరులే కాకుండా, వ్యతిరేకులు కూడా కోరుదాలని శ్రీ పిళ్ళై కోరారు.

రాష్ట్రవ్యవహారాలను కొనసాగించడంలో అందరినీ కూడితీసుకొని పోవడమే విజ్ఞతలని శ్రీ బ్రహ్మానందరెడ్డి గుర్తిస్తారనే తాను విశ్వసిస్తున్నట్టు శ్రీ పిళ్ళై చెప్పారు.

తనకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, చార్మినార్, విశాఖపట్నంలోవు, లేపాక్షి, రామప్పదేవాలయాలు, హనుమకొండ సి హృదయాలు నిర్మల్ పెయింటింగు, శ్రీమతి పొన్నమ్మ తానుపిళ్ళకు విదరీవస్తువు బహూకరించినందుకు శ్రీ పిళ్లే రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రకు ఆంధ్రకేసరిఎట్లా కేరళకు శ్రీ పిళ్ళై అట్లాఅన్నారు. ఆయన ప్రభుత్వానికి ఎప్పుడూ సరైన సలహాలనేఇస్తూ ఉండేవారని, ఆయన త్వరలో ఆరోగ్యవంతులై సతీసమేతంగా అక్కడికి ఒకసారి రావాలని ఆయన కోరారు.

స్పీకరును ఎంపిక చేయవలసింది ముఖ్యమంత్రినని శ్రీ పట్టంతానుపిళ్ళై అన్నారు. ముఖ్యమంత్రి, స్పీకరు అంగీకరించాలని తాను అనడంకాదు. అది యథార్థం అని మాత్రమే మీరు గుర్తించాలి అని ఆయన అన్నారు.

రాష్ట్రపతి శాసన సభల నిర్వహణ పద్ధతిని కూడా ఆయన ప్రశంసించారు.

విజ్ఞులైన గవర్నరు తన మంత్రులతో ఎప్పుడూ పోట్లాడడని, పోట్లాడటంవల్ల ప్రయోజనం కూడా ఉండదని ఆయన అన్నారు.

భారత-బర్మా సరిహద్దు గుర్తింపుపై చర్చలు ప్రారంభం

డెహరాడూన్, ఏప్రిల్ 8 (పి.టి ఐ)

ఇండియా-బర్మా సరిహద్దు కమిషన్ సంయుక్త సమావేశంనేడిక్కడప్రారంభమైనది.

భారత, బర్మా సర్వేదళాలు స్నేహపూర్వక వాతావరణంలో చర్చలు జరిపాయి. సరిహద్దుగుర్తింపుకు అవలంబించవలసినసాంకేతిక పద్ధతుల విధానాలను గూర్చి వారు ప్రధానంగా చర్చించారు.

సర్వేయర్ జనరల్ జె. ఎస్. పైంథాల్ ఇండియా జట్టుకు, బర్మా స్వారేశాఖ డైరెక్టర్ జనరల్ ఆంగ్ బర్మా జట్టుకు నాయకత్వం వహిస్తున్నారు.

ఈ చర్చలు ఇక్కడ మూడు రోజుల పాటు జరుగుతాయి అనంతరం ఢిల్లీలో ప్రారంభమౌతాయి.

నాగా ప్రతినిధులతో చర్చలకు అవకాశాలు సన్నగిల్లుతున్న సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (పి.టి.ఐ)

అజ్ఞాతనాగా నాయకులు ఆచరణ సాధ్య ప్రతిపాదనతో ముందుకురానిపక్షంలో కేంద్రప్రభుత్వం వారితో తిరిగి చర్చలుజరిపేఅవకాశంలేదనిఅభిజ్ఞ వర్గాలవారు పేర్కొంటున్నారు.

ఇంతవరకు నాగా ప్రతినిధులతో కేంద్రప్రభుత్వ ప్రతినిధులు ఆరుపర్యాయాలు చర్చించినా రాజ్యాంగ పరిధిలో ఇమిడే పరిష్కారం రూపొందనేలేదు. నాగా అజ్ఞాతోద్యమం ఘర్షణలకుదిగని పక్షంలో కాల్పుల విరమణను పొడిగించడానికి ప్రభుత్వం సమాయత్తంచవచ్చు.

గన్నవరం నుండి పోటీకి అట్లూరి శ్రీమన్నారాయణ

మార్క్సిస్టుపార్టీ నిర్ణయం

హైదరాబాద్, ఏప్రిల్ 8 (ఎ.ఎన్.ఎస్)

గన్నవరం నియోజకవర్గం నుండి జరిగే ఉపఎన్నికలలో మార్క్సిస్టుపార్టీ కమ్యూనిస్టుపార్టీ తరపున పోటీచేయడానికి శ్రీ అట్లూరి శ్రీమన్నారాయణను కృష్ణాజిల్లా పార్టీ కార్యవర్గం ఎంపిక చేసింది దానిని రాష్ట్ర కార్యదర్శి వర్గం ఆమోదించాలి.

లోక్‌సభలో కె.ఎల్.రావు ప్రకటన

(1వ పేజీ తరువాయి)

రాష్ట్రాలకే ఎక్కువగా లాభం కలిగినదని ఆయన చెప్పారు. ఈ నదీపరీవాహ ప్రాంతం నుండి మహారాష్ట్రకు 161 శతకోటి ఘనపుటడుగులు, మైసూరుకు 181 శతకోటి ఘనపుటడుగులు నీరు లభించగా, ఆంధ్రకు ఏడు శతకోటి ఘనపుటడుగుల నీరు మాత్రమే లభించినదని డాక్టర్ రావు వివరించారు. తాను అక్రమంగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపించడం పూర్తిగా తప్పుఅని ఆయన చెప్పారు.

గండక్ ప్రాజెక్టు "చాలా ఉపయోగకరమైన"దని, దానిని త్వరగా పూర్తి చేయడానికి ధనాభాన సమస్య అడ్డు తగులనీయమని ఆయన చెప్పారు.

బహుళనష్ట సాధ్యమైన శరావతి ప్రాజెక్టు

మైసూరులోని శరావతి ప్రాజెక్టును గురించిప్రస్తావిస్తూ, ఇంజినీరింగ్ దృష్ట్యా ప్రపంచంలో కల్లా అతి కష్ట సాధ్యమైన ప్రాజెక్టులలో ఇదొకటని డాక్టర్ రావు చెప్పారు. అక్కడి భూమి నీటి కంటె తేలికైనది. దాని నిర్మాణం పూర్తి చేయడం దేశానికి గర్వకారణమైన ఇంజినీరింగ్ కృషిఅవుతుంది. నిజానికిమైసూరు అభివృద్ధికి అది చాలా వరకు కారణమవుతుంది అని ఆయన వివరించారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్పను అభినందిస్తూ, ఆయన ఈ విషయంలో గట్టిగా కృషి చేయకపోయినట్టయితే ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆలోచనను ఎప్పుడో స్వస్తిచెప్పడం జరిగేదని డాక్టర్ రావు చెప్పారు.

ద్విగుణీకృతమైన విద్యుచ్ఛక్తి ఉత్పాదక శక్తి

దేశంలో విద్యుచ్ఛక్తి ఉత్పాదనశక్తి ఇప్పుడు ద్విగుణీకృతమైనదని, ప్రస్తుతం తలకు 90 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి మాత్రమే సరఫరా అవుతున్నదని త్వరలోనే ఇది 180 కిలోవాట్లకు పెరుగుతుందని డాక్టర్ రావు చెప్పారు.

కొద్ది సంవత్సరాల క్రితం వ్యవసాయావసరాలకు 800 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి మాత్రమే వినియోగం అవుతూండేదని, ఇప్పుడిది800కిలోవాట్లకు పెరిగినదని ఇది చెప్పుకోదగ్గ అభివృద్ధి అని ఆయన చెప్పారు.

"బ్రహ్మాండమైన అభివృద్ధి"

గత సంవత్సరంలో తన శాఖ సాధించిన బ్రహ్మాండమైన అభివృద్ధి అదనంగా 20 లక్షల ఎకరాలభూమికి నీటిసరఫరా సౌకర్యం కల్పించడం విద్యుచ్ఛక్తి సరఫరాను 19 లక్షల కిలోవాట్లు పెంచడం అని ఈ అభివృద్ధిని సాధించినందుకై తన శాఖ అభినందనార్హమని ఆయన అన్నారు.

విద్యుక్తి ప్రాజెక్టుల నిర్మాణానికి వచ్చే నాలుగైదు సంవత్సరాలలోగైర్వేలకంటే చాలా ఎక్కువగా పెట్టుబడి పెట్టడం జరుగుతుందని, వాటిద్వారా ఆదాయంకూడా ఎక్కువగానే లభిస్తుందని ఆయన చెప్పారు

కేరళమంతటా విద్యుచ్ఛక్తిరేట్లు ఒకే విధంగా ఉండాలన్న కోరికను ప్రస్తావిస్తూ, సుమారు 5,30,000 కిలోమీటర్ల ట్రాన్స్‌మిషన్ లైన్లు వేసిన తరువాతనే ఇది సాధ్యమవుతుందని ఆయనచెప్పారు. వచ్చే కొద్దిసంవత్సరాలలో ఈవిషయంలో మనదేశం బ్రహ్మాండమైన కృషిచేయవలసి ఉంటుందని ఆయన చెప్పారు.

వివాదాల పరిష్కారానికి ఉత్తమ పద్ధతి

అంతర్రాష్ట్రీయ నదీజలాల వివాదాన్ని చర్చలద్వారా పరిష్కరించుకోవడమే ఉత్తమపద్ధతి అని, ఇది సాధ్యం కాగలదని అభిప్రాయపడ్డారని ఆయన చెప్పారు.

ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహార వ్యవసాయసంస్థ ఈసూత్రాన్ని ప్రతిపాదించినదనీ భారతదేశం దానికి కట్టుబడి ఉండడానికి తలపెట్టినదని డాక్టర్ రావు చెప్పారు. చర్చలద్వారా వివాద పరిష్కారం సాధ్యంకాకపోతే అంతర్రాష్ట్రీయ నదీజలాల వివాదంచట్టాన్ని అమలు చేయవలసి వస్తుందని అప్పుడు ఈ విషయాన్ని స్వతంత్రమైన నిష్పాక్షికమైన మధ్యవర్తి తీర్పుకోసం ట్రిబ్యునల్‌కు అప్పగించవలసివస్తుందనిడాక్టర్ రావు చెప్పారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తికై ఇంకా అధికమొత్తాలు

గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరాను అధికం చేయాలన్న కోరిక దినదినం పెరుగుతున్న కారణంగా ఇందుకోసం కేటాయించిన 60 కోట్ల రూపాయలను ఇంకా పెంచుతామని ఆయన ప్రకటించారు.

"అంతరికలహాలు: అనర్థాలు"

నర్మదా ప్రాజెక్టును నిర్మిస్తానని సోవియెట్ యూనియన్ ముందుకు వచ్చినదా అని ప్రశ్నించగా అంతఃకలహాలతో సతమతమవుతున్నంత కాలం మన దేశానికి సహాయం చేస్తామని ఎవరూ ముందుకురాదని ఆయన చెప్పారు.

కోయ్నా భూకంపం కారణాల దర్యాప్తు నివేదిక

కోయ్నా ప్రాజెక్టు నీరు రిజర్వాయర్‌లో చేరినఫలితంగా భూకంపంజరగలేదని దర్యాప్తు సంఘం ప్రాథమిక నివేదిక పేర్కొన్నదని ఆయన తెలియజేశారు. విద్యుచ్ఛక్తి ఉత్పాదన కేంద్రానికి నష్టం కలుగలేదని ఆయనఅన్నారు.

డాక్టర్ రావు సమాధానం చెప్పిన తరువాత సభ ఈ శాఖ పద్దులను మంజూరు చేసినది. కోత తీర్మానాలన్నిటినీ ఉపసంహరించుకొన్నారు.

అంతకుముందు ఉప మంత్రి శ్రీ సిద్ధేశ్వరప్రసాద్ చర్చలో జోక్యంకలిగించుకొంటూ, గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో వెనుకబడియున్న బీహార్, అస్సాం, జమ్మూ-కాశ్మీర్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాలకు సహాయం చేయడానికై గైకొనవలసిన చర్యల గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చెప్పారు.

బీహార్ కాంగ్రెస్ నాయకులతో సాదిక్ అలీ సమాలోచనలు

పాట్నా, ఏప్రిల్ 8 (యు.ఎన్.ఐ)

ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ బీహార్ కాంగ్రెస్ నాయకుని కలుసుకొని రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిపై చర్చలు జరిపానని చెప్పారు.

పార్టీలో మూతన దృక్పథం తీసుకురావాలనే వాంఛతోనే వారు చర్చలు జరిపారని, రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని గూర్చి వివిధ దృక్పథాల నుండి చర్చలు జరిపామని ఆయన అన్నారు.

వివిధ కమిటీలను ఏర్పాటు చేయడంలో యువకులకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.

కేంద్ర రాష్ట్రాల మధ్య ఏర్పాటు కవ్వడు తాజా పరిణామాలపై సంప్రతింపులు జరగడం, ఒకనిర్ణయం అంటూ గైకొన్న తరువాత దానికి అందరూ కట్టుబడి ఉండటం అవసరమని శ్రీ సాదిక్ అలీ అన్నారు.

చక్కెర విధానంపై లోక్‌సభలో విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (పి.టి.ఐ)

ప్రభుత్వం అనుసరిస్తున్న చక్కెర, వ్యవసాయ విధానాలపై పలువురు సభ్యులు నేడు లోక్‌సభలో ఆహారశాఖ పద్దులపై జరిగిన చర్చ సందర్భంలో నిశితంగా విమర్శించారు.

చక్కెర ధర కిలో 4-50 వరకు పెరిగిపోవడంపట్ల శ్రీ శివప్ప (స్వ) విమర్శించారు. వ్యవసాయ పథకాల మంజూరీలో రాజకీయాలకుప్రాధాన్యం ఇస్తున్నారని కూడా ఆయన ఆరోపించారు.

యు.పి.లో మధ్యాంతర ఎన్నికలకు వ్యతిరేకత

గవర్నర్ ప్రతిపాదనపై కాంగ్రెస్, పతిపక్షాల విమర్శ

లక్నో, ఏప్రిల్ 8 (యు. ఎన్. ఐ)

ఉత్తర ప్రదేశ్‌లో మధ్యాంతర ఎన్నికలు జరిపించాలనే ప్రతిపాదన పట్ల కాంగ్రెస్ నాయకులు, ప్రతిపక్ష నాయకులు - అందరూ వ్యతిరేకత వ్యక్తంచేశారు.

రాష్ట్రంలో మధ్యాంతర ఎన్నికలు జరిగిన పక్షంలో అది రాజకీయ పార్టీలన్నిటికీ మంచిచేయగలదనే గవర్నర్ గోపాలరెడ్డి ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ రాజకీయ నాయకులు ఆ ప్రతిపాదనను వ్యతిరేకించారు

సంయుక్త విధాయక్‌దళ్ నాయకుడుగా ఎన్నికైన శ్రీ హరిశ్చంద్ర విరోకరులతో మాట్లాడుతూ తమపార్టీని సంప్రతించకుండా గవర్నర్ మధ్యాంతర ఎన్నికలు జరపాలని నిర్ణయించడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు.

విధాయక్ దళ్‌లోని అన్నివర్గాలకు ఆమోదయోగ్యమైన నాయకుని ఎన్నుకున్నదని అందువల్ల గవర్నర్ ఇప్పుడు తనను మంత్రివర్గం ఏర్పాటు చేయవలసినదిగా కోరాలని శ్రీ హరిశ్చంద్ర అన్నారు.

మధ్యాంతర ఎన్నికలు జరపాలనే ప్రతిపాదనద్వారా గవర్నర్ కాంగ్రెస్ పార్టికి మంత్రివర్గం ఏర్పాటుచేసే అవకాశం లేకుండా చేయాలని చూస్తున్నారని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ చీఫ్ విప్ శ్రీ బనారసీదాస్ అన్నారు.

లండన్‌లో విమాన ప్రమాదం

లండన్, ఏప్రిల్ 8 (ఎ.పి)

181 మంది ప్రయాణికులతో స్విట్జర్లాండ్‌కు బయలుదేరిన బి. ఎ. ఎ. సి. విమానం వెంటనే విమానాశ్రయంలోనే కూలి పూర్తిగాతగులబడిపోయింది. దాని అందులోని వారందరూ సురక్షితంగా ఉన్నారు కొందరు గాయపడ్డారు.

ఈనెల 17 నుండి పాకిస్తాన్‌లో కోసిగిన్ పర్యటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (పి.టి.ఐ)

ఈనెల 17వ తేదీ నుండి పాకిస్తాన్‌లో ప్రారంభమయే సోవియట్ ప్రధాని అలెక్సీ కోసిగిన్ అధికార పర్యటనను గూర్చి పాకిస్తాన్ రేడియో వాలా ఎక్కువగా వ్యాఖ్యానిస్తున్నదని రేడియో మాస్కో నేడు ప్రసారంచేసినది.

రావల్పిండిలో పాకిస్తాన్ నాయకులకు కోసిగిన్‌కు మధ్యజరిగే చర్చలు పాక్ సోవియట్ సంబంధాలలో ప్రధాన ఘట్టంకాగలదని కామిర్ అనే ప్రముఖ ఉర్దూపత్రికప్రకారమే మాస్కోరేడియో పేర్కొన్నది.

పాకిస్తాన్‌లోని దౌత్యవర్గాలవారు ఈపర్యటనను ఎంతోఆసక్తితో గమనిస్తున్నారని హారియత్ అనే కరాచీ పత్రిక పేర్కొన్నది.

సోవియట్ ప్రధాని అధికారికంగా పాకిస్తాన్‌లో పర్యటించడం ఇదే ప్రథమం

19న కచ్ అవార్డు వ్యతిరేక సభలు

భుజ్, ఏప్రిల్ 8 (పి.టి.ఐ)

కచ్ అవార్డుకు వ్యతిరేకంగా యీనెల 19, 20 తేదీలలో ఇక్కడ జరిగే సదస్సుకు 500 మందికిపైగా ప్రతినిధులు హాజరు కావచ్చునని భావిస్తున్నారు. మహా గుజరాత్ కచ్ అవార్డు వ్యతిరేక సంఘం సభ్యులు శ్రీ పనత్ మెహతా, శ్రీ వసంత్ నేడిపియయం విలేకరులకు చెప్పారు.

మహాసభలకు 21వ తేదీన పరిహద్దు సత్యాగ్రహ యాత్రకు ఏర్పాట్లన్నీ పూర్తయినాయనికూడా వారుచెప్పారు

శ్రీయుతులు ఇందులాల్ యాజ్ఞిక్ శ్రీ ఎ.బి. వాజ్‌పేయీ మధులిమాయే నాథ్‌పాయ్ వంటి కేంద్ర నాయకులు యీసభలకు హాజరౌతారు.

దక్షిణ రాష్ట్రాలనుండి గుజరాత్ మహారాష్ట్ర నుండి వచ్చే వలంటీర్లు ఇక్కడకువచ్చి సరిహద్దులో నిషేధమండలంలో ప్రవేశించడానికి యత్నిస్తారని బీహార్ ఉత్తరప్రదేశ్ ఇతర ఉత్తర రాష్ట్రాల వలంటీర్లు పార్లమెంట్ వద్ద ప్రదర్శనలలో పాల్గొంటారని ఆయన చెప్పారు.

ఇందిరాగాంధీకి ఆఫ్ఘనిస్తాన్ ఆహ్వానం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (పి.టి.ఐ)

ఆఫ్ఘన్ రాయబారి నేడు ప్రధాని ఇందిరాగాంధీని కలుసుకొనితమదేశాన్ని సందర్శించ వలసింది తమ ప్రభుత్వం తరపున ఆహ్వానాన్ని అంద చేశారు. ఆహ్వానాన్ని ప్రధాని అంగీకరించారు.

వియత్నామ్‌సమస్యపరిష్కారంలో రష్యాదే కీలకమైన పాత్ర

శాశ్వత శాంతిస్థాపనకు దోహదం చేయాలని పౌల్స్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (యు.ఎన్.ఐ)

వియత్నామ్ ఘర్షణను అంతమొందించి సమస్యను శాశ్వతంగా పరిష్కారం చేయడంలో సోవియట్ యూనియన్ ప్రధానపాత్ర నిర్వర్తించగల స్థితిలో ఉందని అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ ఈవారం అమెరికన్ రిపోర్టరులో వ్రాశారు.

కాంబోడియా సమస్యకాన్ని జీర్ణించుకున్న రష్యన్లు వియత్నామ్ యుద్ధరంగాన్ని శాంతి వేదికగా మార్చగలరని ఆయన తన అభిప్రాయాన్నిప్రకటించారు.

శాంతియుత పరిష్కారం కుదిరితే రష్యా అమెరికాలమధ్య సాన్నిహిత్యం ఇంకా పెంపొందగలదనిఆయనఅన్నారు.

వియత్నామ్ సమస్యకు శాంతియుత పరిష్కారం కుదిరినట్లయితే దిగువ ప్రయోజనాలు చేకూరగలవని ఆయన అన్నారు.

అమెరికా ఇంకా ఇతర దేశాలు సైనిక వ్యయాన్ని తగ్గించుకోవడంతో ప్రపంచాభివృద్ధికిముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల అభివృద్ధికి అధిక నిధులు సమకూరడానికి అస్కారం మేర్పడుతుంది.

ఈ నాడు శాంతికి భంగకరంగా ఉన్న సమస్యలను శాంత కాముక దేశాలన్నీ కలిసి సమాలోచనల ద్వారాపరిష్కారం చేసుకోవచ్చు.

శాంతియుత పరిష్కారం కుదిరితే అమెరికా సోవియట్ యూనియన్, భారత దేశం. ఫ్రాన్సు ఇంకా ఇతర దేశాలతో కలసి మెకాంగ్, ఎర్రనదుల జ్వాలా శక్తులవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్మాణానికి పూనుకోవచ్చు.

విశేషాలను ప్రక్కకుపెట్టి చర్చలు సంప్రతింపుల ద్వారా సమస్యల పరిష్కార యత్నం చేయడం ద్వారా ఉత్తమ ఆదర్శం నెలకొల్పిన భారత దేశానికి ప్రపంచమంతా జాతీ ఋణపడి ఉన్నదని పౌల్స్ అన్నారు.

మే 27 నుండి న్యూజిలాండ్‌లో ప్రధాని పర్యటన

వెల్లింగ్టన్ ఏప్రిల్ 8 (రాయిటర్)

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ మే నెల 27 వ తేదీన ఇక్కడకు వస్తారని మూడు రోజుల పర్యటనానంతరం 29వ తేదీన ఇక్కడి నుండి బయలుదేరి వెడతారని న్యూజిలాండ్ ప్రధాని హోల్యోకే నేడు ప్రకటించారు.

ఆస్ట్రేలియా ప్రధాని హెరాల్డ్ హోల్ట్ మృతి కారణంగా శ్రీమతి ఇందిరా గాంధీ ఆస్ట్రేలియా న్యూజిలాండ్ పర్యటన కార్యక్రమాన్ని అవసరి నెలలో వాయిదా వేసుకున్నారు.

ఆ స్ట్రేలియా పర్యటనానంతరం శ్రీమతి గాంధీ న్యూజిలాండ్ వస్తారు. అక్కడి నుండి ఆమె నేరుగా స్వదేశానికి వెడతారు.

పందలాది గిరిజనుల అరెస్టు

(1వ పేజీ తరువాయి)

ప్రధాన నాయకులలోఒకరని తీర్మానం జరుగుతున్న ఎన్నోసంవత్సరాల క్రితమే ఆయన ఆ ప్రాంతానికి వెళ్ళి అక్కడ స్థిరపడి గిరిజన యువతిని వివాహ మాడారు. ఆయన ఇంకా పోలీసులకు పట్టుబడలేదు

పార్వతీపురంపరిస్థితినిగక్సల్ వారికోసారి, 1940 దశాబ్దాంతం నాటి తెలంగాణా పోరాటంతోగాని పోల్చడంపట్ల శ్రీవికుమార్ లాల్ విముఖత వ్యక్తం చేస్తూ అట్టి సామాన్యులకుతగిన సాక్ష్యాధారాలేవీ ఇంతవరకు లేవని ఆయన అన్నారు.

గ్రామాలలో పరిపాలన యంత్రాంగాన్ని పెంపొందించేవరకు, పోలీసు పోలీసు కిటికాలు కొనసాగుతాయి. ఇంతకు పూర్వం ఎప్పుడైనా తనిఖీకి వచ్చిపోయే ఆటవీ శాఖాధికారులు మినహా ప్రభుత్వ యంత్రాంగమనేదే ఆ ప్రాంతంలోలేదు. గిరిజనుల ఇబ్బందులు తొలగించేందుకు సత్వరచర్యలకై ప్రభుత్వ ప్రత్యేకాధికారిని నియమించింది

గిరిజనుల స్థితిగతులు మెరుగు పరచవలసిన అవశ్యకత ఉన్నదని ప్రభుత్వం గుర్తిస్తున్నట్టు అధికార ప్రతినిధి తెలిపాడు. అందుకై కార్యక్రమం ముసాయిదా తయారౌతున్నది. రాకపోకల సదుపాయాల అభివృద్ధికిప్రాధాన్యాన్ని వ్వడం జరుగుతుంది.

చంద్రమండలంపై ఇనుక పొర

మాస్కో, ఏప్రిల్ 8 (యు.ఎన్.ఐ)

చంద్రమండల ఉపరితలంపై ఇనుక పొర ఆవరించి ఉన్నది.

సోవియట్ యూనియన్ ప్రయోగించిన "లూనా-18" ఉపగ్రహం చంద్రమండలంపై దిగినప్పుడు సేకరించిన సమాచారంవల్ల ఈ విషయం తెలిసింది.

భూమిస్వభావాన్ని పరిశోధించే పద్ధతుల ప్రకారమే చంద్రమండల ఉపరితల స్వభావాన్నికూడా పరిశీలించడం జరిగింది.

చంద్రమండలంపై "లూనా-18" దిగిన "తుపానుల సముద్రం" ఉపరితలంపై లోతుపు రేణువుల పొరఉన్నది, "లూనా

ఇది విశేషాత్మకమైన చలన చిత్రమే కాదు: సినీప్రేక్షకుడు ఆలోచించవలసిన ఉత్తేజాత్మక చిత్రం

మూర్తీభవించిన మ్యూజికల్

మిలన్ కిరాత్

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

శర్మిళాటాగూర్, సంజయ్, ప్రకాశ్, హెలెన్, జానీవాకర్, అభిభట్టాచార్య

నవరంగ్ అప్సర నోబుల్

హైదరాబాద్ లాల్‌దర్వాజ, హైదరాబాద్ మల్లేపల్లి, హైదరాబాద్

కల్పన-సికింద్రాబాద్ అజంత-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు 3-30, 6-30 9-30

మోహన్-పారంగాబాద్ రాజరాజేశ్వరి వరంగల్

—మూవీ ఇమ్పు రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

విజయ చాముండేశ్వరీ వారి సవరాత్రి

దర్శకత్వం: టి రామారావు

శ్రీ నాగేశ్వరరావు, సావిత్రి, గుమ్మడి, రమణారెడ్డి, వగైరా

అలంకార్-సికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30 నవయుగ

నేడే చూడండి నేడే చూడండి

బసంత్-హైదరాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3-00, 6-00, 9-30

శ్రీదుర్గాకళామందిర్ వరంగల్ అశోక్ నిజామాబాద్ వెంకటలక్ష్మి ఖమ్మంమెట్టు

విజయవంతమైన 4వ సంవత్సర వారం!

పద్మశ్రీ యన్ టి రామారావు ద్విపాత్రాభినయం చేసిన అపూర్వ హాస్యరస భరిత అందాల సాంఘిక చిత్రం



కె. బి. యస్. ప్రొడక్షన్స్

తిక్కశంకరయ్య

అశోక్ హైదరాబాద్ అంజలి-సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

గమనిక: కాంప్లిమెంటరీలు రద్దు సేరవు

జ్వాలలనుండి సంగీత స్వరాలు

న్యూయార్క్, ఏప్రిల్ 8

అమెరికాలో ఒక పరిశోధనలో నిప్పుతో శ్రవణాకారంకరమైన ధ్వని పుట్టిస్తున్నారు.

ఎసిటిలిన్ వెలింగు టార్చి నుంచి వచ్చే జ్వాల విద్యుత్ సంకేతాలను నేరుగా సంగీత గానూ, మాటలు గానూ మార్చివేయగలదు. ఇట్లా వచ్చే ధ్వని ఒక గది లేక హాలులంతా వినిపిస్తుంది.

"ఈ టార్చి జ్వాలలనుంచి వచ్చే టేప్ రికార్డు ధ్వని మాకు పరమాశ్చర్యం కల్గించింది". అని వేన్ జాక్ జాక్ అనే ఒక పరిశోధకుడు చెప్పాడు. సనిపేడ్ (కాలిఫోర్నియా) లోని యునైటెడ్ ఎరో స్పేస్ కార్పొరేషన్ టెక్నాలజీకేంద్రంలో ఈయన పని చేస్తున్నాడు.

ఈ పరిశోధనలో పని చేస్తున్న ఎతిమ్మా శాస్త్రజ్ఞులు డాక్టర్ ఏ. జి. కెటానియో, కె. ఎల్. జేకర్.

"జ్వాలలను వినియోగించి ఒక కొత్త దూర శ్రవణ యంత్రాన్ని తొలిసారిగా తనిపెట్టాము. ఈ జ్వాల నుంచి ధ్వని అన్నివైపులకు ఒకే శక్తితో చిమ్ముతుంది" అని డాక్టర్ కెటానియో చెప్పారు. ఈ లౌడ్ స్పీకరు నాటకశాలలకు సినిమా థియేటర్లకు బాగా పనికి వస్తుంది.

ఈ జ్వాల ధ్వని ఎలా ఉన్నా సరే దాన్ని యథాతథంగా తిరిగి వినిపింపచేస్తుంది. మామూలు లౌడ్ స్పీకర్లు కొన్ని కొన్ని రకాల ధ్వనులను సరిగా వినిపింప జేయలేవు.

అయితే అనేక ఇతర కారణాల వల్ల ఈ ఎసిటిలిన్ టార్చి ని మామూలు లౌడ్ స్పీకర్లకు బదులు ఉపయోగించటానికి వీలుండదని ఈ పరిశోధకులు చెబుతున్నారు. కాని రెడు ఇంజన్లవంటి వాటి ధ్వనిని తగ్గించజేయటానికి ఈ జ్వాలను ఉపయోగించుకోవచ్చు నంటున్నారు.

మంటలపై ధ్వని ప్రభావాన్ని మొదటిసారి కనిపెట్టటం జరిగింది. మొదటిసారి ఒక సంగీత కచేరి జరుగుతుండగా ఒక వాయు జ్వాల ఎగిరిపోయి నెలో అనే వాయు ద్రవ్యపు స్వరాలపై పడినప్పుడు దీని ప్రభావం కనిపెట్టారు. స్వరాలపై, అయితే మంటలే ధ్వనులను పుట్టిస్తాయనే సంగతి ఇంతవరకూ ఎవరూ కనిపెట్టలేదు.

నేడే ఉ: 10.30 గంటలకు ప్రారంభం

'ఇద్దరు మొనగాళ్ళు'

కాంతారావు, కృష్ణ, సంధ్యారాణి, సుకన్య

సుభాష్-ముషీరాబాద్

రోజూ 4 ఆటలు: 10-30, 3-00, 6-00, 9-30

మంగళ, బుధ, గురువారములు ఉదయం 11.00 గంటలకు

పల్నాటియుద్ధము (తెలుగు)

శ్రీ యస్. టి. రామారావు, గుమ్మడి, కాంతారావు, రాజనాల, హరనాథ్ భానుమతి, జమున, అంజలీదేవి, వగైరా

కమల్-హైదరాబాద్

మంగళ, బుధ, గురువారములు ఉదయం 11-00 గంటలకు

శ్రీకృష్ణమహిమ (తెలుగు)

శ్రీ కాంతారావు, కె. ఎస్. ఆర్. ఇయంతి వగైరా

రహత్-ముషీరాబాద్

టికెట్లు: రూ 0-60, 0-80, 1-10, 1-60

నేడే చూడండి!

విజయ ప్రొడక్షన్స్ వారి

పాతాళభైరవి

యస్. టి. రామారావు, మాలతి, యస్. వి. రంగారావు, బాలకృష్ణ, రేలంగి

దర్శకత్వం: కె. వి. రెడ్డి బి. ఎస్సీ. (ఆనర్స్)

సంగీతం: ఘంటసాల

కమల్-హైదరాబాద్

ఆటల వివరాలు: 2-30, 6-00, 9-30

—విజయరిలీజ్

భాషావిధానంపై ఎరువుల కర్మాగారాధికారి విమర్శ

లోక్‌సభలో పలువురు సభ్యుల ఆక్షేపణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8 (యు. ఎన్. ఐ)

ట్రాంబేలోని ఎరువుల, రసాయనిక పదార్థాల ఫ్యాక్టరీ ప్రధానాధికారి ప్రభుత్వ భాషా విధానాన్ని విమర్శించడం అనుచితమని లోక్‌సభలో నేడు పలువురు సభ్యులు ఆక్షేపణ తెలిపారు.

రాజగిరి ఇనిస్టిట్యూట్‌లో యథాలాపంగా ప్రసంగిస్తూ ఆందోళన జరగవద్దని విద్యార్థులకు హితబోధచేసినట్టుగా ఆ అధికారి వివరించారని పెట్రోలియం, రసాయనిక పరిశ్రమలశాఖ సహాయ మంత్రి శ్రీ రఘురామయ్య చెప్పారు. ఆ అధికారి ప్రసంగ పాఠాలను మళయాల పత్రికలనుండి శ్రీ ఎ. శ్రీధరన్ ఉదహరించారు. విద్యార్థులను ఆయన రెచ్చగొట్టారని ఆయన ఆరోపించారు.

ఆ అధికారి ప్రభుత్వాధికారులకు వర్తించే సూత్రాలను ఉల్లంఘించినది లేని దీ దర్యాప్తు జరపాలని ఆయన కోరారు.

'గాంధీ హత్య - నేను' పుస్తకం జప్తుపై గాడ్సే రిట్ దాఖలు

బొంబాయి, ఏప్రిల్ 8 (పిటిఐ)

"గాంధీ హత్య- నేను" అనే పుస్తకాన్ని భారతీయ శిక్షా స్మృతిలో 99వ సెక్షన్ క్రింద జప్తు చేయడాన్ని సవాల్ చేస్తూ నాథూరామ్‌గాడ్సే సోదరుడు గోపాల్ వినాయక్ గాడ్సే పెట్టుకొన్న పిటిషన్‌ను బొంబాయి హైకోర్టు ఫుల్ బెంచి నేడు కొట్టివేసింది. ఈ పుస్తకంలో దేశంలోని హిందువులు, ముస్లిముల మధ్య వైరభావం రెచ్చగొట్టే విషయాలు ఉన్నాయని, ఈ పుస్తకం ప్రచురించడం భారతీయ శిక్షా స్మృతిలోని 153వ సెక్షన్ క్రింద శిక్షార్హమని అనడం సరికాదని గాడ్సే వాదించారు. ఈ ఫుల్ బెంచిలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎన్. ఎ. మోదీ కూడా ఉన్నారు.

జూన్ 17వ తేదీలోగా సమాధానం ఇవ్వాలని న్యాయమూర్తులు ప్రభుత్వాన్ని ఆదేశించారు.

ఈ పిటిషన్‌కు ప్రతివాదులు కేంద్ర ప్రభుత్వం, ఢిల్లీ పాలకమండలి, మహారాష్ట్ర ప్రభుత్వం, పూనా ప్రథమశ్రేణి జుడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ జి. ఎస్. నింబాల్‌కర్, పూనా పోలీసు కమీషనర్.

మహాత్మాగాంధీ హత్యకు దారితీసిన కుట్రలో భాగస్వాములైనందుకు గాడ్సేకు యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. మామూలు హత్యకేసు విచారణకు, ఈ కేసు విచారణ భిన్నమైనదని, హంతకుడు మహోన్నతవ్యక్తి కావడం, హత్యకు రాజకీయమైన కారణాలుండడం, ఈ కేసులో ముఖ్య నిందితుడు నాథూరామ్ గాడ్సే నేరాన్ని అంగీకరించడం ఈ విభిన్నతకు కారణమని గాడ్సే వాదించాడు. ఈ కథలో ప్రధాన పాత్రధారులకు సంబంధించిన అనేక పరిస్థితులు వెల్లడికాలేదని, నాథూరామ్ గాడ్సే ఇచ్చిన వాఙ్మూలాన్ని భారత శిక్షా స్మృతిలోని 342వ సెక్షన్ క్రింద ప్రభుత్వం నిషేధించి, వెల్లడించకపోవడంవల్ల గాంధీజీ హత్యకు దారితీసిన కారణాలు వివరించే ఈ వాఙ్మూలం గురించి ప్రజలకు తెలియకుండా పోయినదని, ఈ కేసు విషయంలో ఏ అభిప్రాయమైనా ఏర్పరచుకోవడానికి ఆధారంగా ఉపయోగపడగలిగినది ఈ వాఙ్మూలమేనని కూడా గాడ్సే వాదించాడు.

శైలునుండి విడుదల అయిన తరువాత గాడ్సే "అస్మిత ప్రకాశన్" యజమాని జి.వి. విపారీతో పరిచయం కలిగించుకొన్నాడు. అస్మిత ప్రకాశన్ ప్రకటించే "సైంబన్" అనే పత్రిక 16 సంచికలలో తన అభిప్రాయాలను, అనుభవాలను కిస్తులవారీగా ప్రకటించాడు. అవి పూర్తి అయిన తరువాత "గాంధీహత్య: నేను" అనే పేరుతో ఒక పుస్తకాన్ని 1967 అక్టోబర్ 12వ తేదీన ప్రచురించాడు.

పూనా జుడిషియల్ మేజిస్ట్రేట్ జారీచేసిన వారంటు ననుసరించి గాడ్సే ఇంటిని సోదా చేసి, కొన్ని పుస్తకాలు ప్రతితో పాటు పంచనామా చేశారు. భారత శిక్షా స్మృతిలోని 99 (ఎ) సెక్షన్ క్రింద మహారాష్ట్ర ప్రభుత్వ జారీ చేసిన ఆదేశ ప్రకటన గురించి గాడ్సే తరువాత తెలుసుకొని, అది చెల్లనేరదంటూ తనిపిటిషన్ దాఖలు చేశాడు.

ఈ పుస్తకంలోని విషయాలకు భారత శిక్షా స్మృతిలోని 153 (ఎ) సెక్షన్‌లోని నియమాలు వర్తించవని, ఈ పుస్తక ప్రచురణ పలువురు హిందువులు, ముస్లిముల మధ్య విద్వేషాలు ఉత్పన్నమైనట్టు సాక్ష్యమేదీ లేదు గనుక ముస్లిములకు బాధ కలిగించే విషయమేదీ ఈ పుస్తకంలో లేదని, ఈ పుస్తకం ప్రచురించినందుకు దేశంలో ఎక్కడా తనపై కేసు పెట్టలేదని, ఈ పుస్తకంలోని విషయాలు నిరంతరాయంగా ప్రచురితమైనప్పటికీ తనపై రెండున్నర సంవత్సరాల వరకూ ఏచర్యకు గైకొనలేదని గాడ్సే వాదించాడు.

ఆజంజాహి మిల్లు లాకౌట్ అక్రమం

మునిసిపాలిటీ అధ్యక్షుడు ఉమారెడ్డి ప్రకటన

వరంగల్, ఏప్రిల్ 8 (ఏ.ఎస్.ఎస్)

ఆజంజాహీమిల్లులో లాకౌట్ ప్రకటించడం తప్పుడు సలహాల ఫలితమైనదని, దానిని అందరూ తీవ్రంగా ఖండించాలని వరంగల్ నగర పాలకమండలి అధ్యక్షుడు శ్రీ పి. ఉమారెడ్డి నేడిక్కడ చెప్పారు.

ఈ లాకౌట్ ఫలితంగా నాలుగు వేల మంది కార్మికులు నిరుద్యోగులై వారని, ఇప్పటికి 11 రోజులైనప్పటికీ, కార్మికులు ఇంతవరకూ ప్రశాంతంగానే ఉన్నారని శ్రీ ఉమారెడ్డి అన్నారు. రాష్ట్రంలోకల్లా పెద్దదైన ఈ మిల్లు గత రెండుమూడు సంవత్సరాలుగా నష్టానికి గురి అవుతున్నదని, ఇందుకు కారణాల గురించి రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి, ఈ మిల్లు సక్రమంగానూ, లాభదాయకంగానూ పనిచేసే విధంగా చూడాలని ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ విషయంలో స్వయంగా జోక్యం కలిగించుకొని, మిల్లును వెంటనే పునః ప్రారంభించాలని ఆదేశించాలని ఆయన కోరారు. మిల్లును జాగుచేయడానికి మొదటి చర్యగా హైదరాబాద్‌లో ఉన్న దీని కేంద్ర కార్యాలయాన్ని వరంగల్‌కు మార్చాలని శ్రీ రెడ్డి సూచించారు. నాలుగు వేల మంది బ్రతుకు తెరువును, 34 సంవత్సరాల నుండి నడుస్తున్న మిల్లు పునరుజ్జీవనానికి సంబంధించిన సమస్య కనుక ఈ విషయంలో ప్రభుత్వం త్వరగా గట్టి చర్యలు గైకొంటుందని ఆశిస్తున్నానని కూడా శ్రీ ఉమారెడ్డి చెప్పారు.

నౌకలకు కొత్త రకం చుక్కాని

న్యూయార్క్, ఏప్రిల్ 8

నౌకలలో ఇప్పుడు ఉపయోగిస్తున్న చుక్కానిస్థానే అమెరికాలో కొత్తరకం చుక్కాని తయారు చేశారు.

ఇంతవరకు ఇది ప్రయోగ స్థాయిలోనే ఉన్నది. లేబరేటరీలలో నీటి టాంకులలో దీన్ని ప్రయోగం చేస్తున్నారు. నౌకలను సులువుగానూ, త్వరగానూ త్రిప్పటానికి ఇది బాగా పనికి వస్తుందని పాత చుక్కాని కంటే ఇది అనేక విధాలుగా ఉపయోగకరమైనదని పరీక్షల ద్వారా తేలింది.

నౌక ప్రొపెల్లర్ చుట్టూ అర్ధచంద్రాకారంలో ఇది ఉంటుంది. యీ అర్ధచంద్రాకారపు సాధనాన్ని అటూ ఇటూ త్రిప్పటంద్వారా నౌక స్టీరింగు కంట్రోలు చేయవచ్చు.

ఈ సాధనం లోపలవే ప్రొపెల్లర్ తిరుగుతుంటుంది. కుడివైపునకు నౌక తిరుగాలంటే ఈ సాధనాన్ని ప్రొపెల్లర్ కుడివైపునకు త్రిప్పాలి. ఎడమవైపుకు నౌకను మళ్ళించాలంటే ప్రొపెల్లర్ ఎడమవైపునకు ఈ సాధనాన్ని త్రిప్పాలి.

విమానం రెక్కలకు, హైడ్రో హాయిల్ తరహా లోయలకు వలనం కలిగించే విధానం ఆధారంగా ఈసాధనాన్ని తయారు చేశారు. నీటికగానీ గాలికగానీ దిగువ భాగంలో కంటే ఉపరి భాగంలో వేగం అధికం అన్న మాత్రం దీనికి ఆధారం.

కేంబ్రిడ్జిలోని మెసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ పద్ధతి కనిపెట్టి లేబరేటరీ పరీక్షలు జరిపారు.

అనపర్తి గ్రామంలో 10 వేల రూపాయల గడియారాల జప్తు

రాజమండ్రి, ఏప్రిల్ 8 (పిటిఐ)

గత బుధవారంనాడు అనపర్తిగ్రామములో 10 వేల రూపాయల ఖరీదుచేసే 62 విదేశీ గడియారాలను ఎక్సైజ్ సిబ్బంది ఒక వ్యక్తివద్ద స్వాధీనం చేసుకొన్నారు.

దొంగరవాణాదారులను పట్టుకోవడానికి ఈ గ్రామంపై ఎక్సైజ్ సిబ్బంది దాడిచేయడానికిది రెండవ పర్యాయం.

పారిశ్రామిక అశాంతికి రాజకీయనాయకులే కారణం

ఎస్. ఎం. పాటిల్ అభిప్రాయం

హైదరాబాద్, ఏప్రిల్ 8 (పి.టి.ఐ)

కేంద్రంలోను, రాష్ట్రాలలోను వివిధ స్థాయిలో గల రాజకీయ విభేదాలు పారిశ్రామిక సంబంధాలను నాశనంచేస్తున్నాయని హిందుస్థాన్ యంత్రపరికరాల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ శ్రీ ఎస్. యం. పాటిల్ అన్నారు. ప్రధానమైన కార్మిక సంఘాలన్నీ ఏదో ఒక పార్టీకి అనుబంధంగా పనిచేస్తూ ఉండటమే ఇందుకు కారణమని ఆయన అన్నారు.

కార్మిక సంఘాల నాయకులు స్వప్రయోజనాలతో కొన్ని సందర్భాలలో కార్మికుల భావి ప్రయోజనాలకు పూర్తిగా నష్టం కలిగించే చర్యలను తీసుకొనేట్లు చేస్తున్నారని ప్రభుత్వ వాణిజ్య సంస్థలపై జరిగిన చర్చా గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన వివరించారు.

రాజకీయనాయకులు తమ లక్ష్యాలను సాధించుకోవడానికై కార్మికులను ఉపయోగించు కుంటున్నారని దీనివల్లనే పరిశ్రమలలో క్రమశిక్షణారాహిత్యం, అల్లర్లు, పాలకవర్గంపై నిరాధారమైన ఆరోపణలు చేయడం వంటివి బయలుదేరుతున్నాయని శ్రీ పాటిల్ అన్నారు.

కార్మికులు ప్రతివిషయంలోను చట్టాల కోసం చూడకూడదని, యజమానులతో ముఖాముఖి చర్చలద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం, సాధ్యమైనంత తక్కువగా ప్రభుత్వ జోక్యం పాటించాలని ఆయన పేర్కొన్నారు.

పాణానికి ప్రాణం బలిగొంటామని నీగ్రోల హెచ్చరిక

ఎలీహానా, ఏప్రిల్ 8 (ఎ పి)

ఎలీహానా నీగ్రోలు ఉత్సవాలను నీగ్రోలు జరిపారు. ఉత్సవాలలో ప్రసంగించిన ఒక వక్త "అమెరికాను తమ కడుపటి డాక్టర్ కింగ్‌ను బహుమతి చేశాను. ఇక పాణానికి ప్రాణం బలిగొనడం జరుగుతుంది" అని హెచ్చరిక చేశారు.

"ఇక లహాంలనుగురించి విస్మరించండి. అమెరికా ఇక రామ్ బ్రౌన్, స్టోక్లీ కార్మైకేల్ వంటి తీవ్రవాద నీగ్రోలను చెడుతోన్నా పలిసి ఉంటుంది" అని ఆయన అన్నారు.

నీగ్రో శ్వేతజాతి విద్యార్థుల సభలో మాట్లాడుతూ ఆయన పై విధంగా అన్నారు.

కాచిగూడ రైల్వే కాలనీలో శ్రీరామ నవమి ఉత్సవాలు

హైదరాబాద్, ఏప్రిల్ 8

కాచిగూడ రైల్వే కాలనీలో ఏప్రిల్ 7వ తేదీన సంరంభయుతంగా జరిగిన శ్రీరామనవమి ఉత్సవాలకు దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజరు శ్రీ వి. టి. నారాయణన్ అధ్యక్షతవహించారు. ఆంధ్రప్రదేశ్ విధాన సభాధ్యక్షులు శ్రీ బి.వి. సుబ్బారెడ్డి యీ సమావేశానికి ముఖ్యాతిథిగా విచ్చేశారు. ఈ ఉత్సవాలను కాచిగూడ రైల్వే కాలనీ సమితి యేర్పరచింది.

ఉత్సవాలలో పాల్గొన్న రైల్వే ఉద్యోగులు, వారికుటుంబీకులు, పరిసర ప్రాంతవాసులకుద్దేశించి తన ప్రసంగములో శ్రీ నారాయణన్ దేశమంతటా జరిగే శ్రీరామనవమి ఉత్సవాలవంటి సందర్భాలు మన జాతీయైక్యతను పెంపొందింపజేస్తాయని విశ్వాసించారు. ఈ సందర్భాలలో ప్రజలు తమదైనందిన సాంఘిక బాధలను మరిచి దైవచింతనలో జీవితంపట్ల ఉదారదృష్టిని అలవరచుకోడానికి అవకాశం ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

వివిధ ప్రాంతాల కార్యకర్తలలో తలమునకలవుతున్న ప్రజలకు రామాయణం స్వచ్ఛమైన జీవన ధోరణిని అజేయటట్టు చేస్తుందని శ్రీ సుబ్బారెడ్డి యీ సందర్భంలో మాట్లాడుతూ చెప్పారు. యీ ఉత్సవాలను యేర్పరచిన కాలనీ సమితి కాలనీ నివాసులలో ఆధ్యాత్మిక చింతన కలిగేటట్టు తమగృహాలను అలంకరించవలసిన అవసరాన్ని ఆయన వ్యక్తం చేశారు.

సాయంత్రం శ్రీ మతి వసుమతి దంపతులతో శ్రీ రఘుపాత్రుడు, శ్రీమతి ఉషారెడ్డి నీహారుహాస్య కచేరీ జరిగాయి. "రామ నవమి" మీద నవయుగ వాల్మీకి ప్రఖ్యాత శ్రీపానగుండి సీతారామ దీక్షితులు కార్ ఉపన్యాసాలిచ్చారు.

బాధకరమైన పైల్సును శస్త్రచికిత్సచేసి, నయం చేస్తుంది
క్రమవికిత్స లేకుండా, క్రొత్త విధంగా
దురదను పోగొట్టి, నొప్పిని నివారిస్తుంది

హెచ్చుతూన్నా—మొట్టమొదటిసారి, వైద్య శాస్త్రజ్ఞులు శస్త్రచికిత్సకు అవసరమైనదాన్ని కనుగొన్నారు. ఇప్పుడు శస్త్రచికిత్సలేకుండ పైల్సును శస్త్రచికిత్సచేసి, దురదను ఆపి నొప్పిని నివారించే అద్భుత శక్తి దీని పదార్థంలో ఉంది.

ఇంతవరకు ఇది ప్రయోగ స్థాయిలోనే ఉన్నది. లేబరేటరీలలో నీటి టాంకులలో దీన్ని ప్రయోగం చేస్తున్నారు. నౌకలను సులువుగానూ, త్వరగానూ త్రిప్పటానికి ఇది బాగా పనికి వస్తుందని పాత చుక్కాని కంటే ఇది అనేక విధాలుగా ఉపయోగకరమైనదని పరీక్షల ద్వారా తేలింది.

నౌక ప్రొపెల్లర్ చుట్టూ అర్ధచంద్రాకారంలో ఇది ఉంటుంది. యీ అర్ధచంద్రాకారపు సాధనాన్ని అటూ ఇటూ త్రిప్పటంద్వారా నౌక స్టీరింగు కంట్రోలు చేయవచ్చు.

ఈ సాధనం లోపలవే ప్రొపెల్లర్ తిరుగుతుంటుంది. కుడివైపునకు నౌక తిరుగాలంటే ఈ సాధనాన్ని ప్రొపెల్లర్ కుడివైపునకు త్రిప్పాలి. ఎడమవైపుకు నౌకను మళ్ళించాలంటే ప్రొపెల్లర్ ఎడమవైపునకు ఈ సాధనాన్ని త్రిప్పాలి.

విమానం రెక్కలకు, హైడ్రో హాయిల్ తరహా లోయలకు వలనం కలిగించే విధానం ఆధారంగా ఈసాధనాన్ని తయారు చేశారు. నీటికగానీ గాలికగానీ దిగువ భాగంలో కంటే ఉపరి భాగంలో వేగం అధికం అన్న మాత్రం దీనికి ఆధారం.

కేంబ్రిడ్జిలోని మెసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ పద్ధతి కనిపెట్టి లేబరేటరీ పరీక్షలు జరిపారు.

CHOTA-21 PM TEL

పుల్లేపల్లి, ఆగాపుర, విజయనగర్, అనిఫ్‌నగర్, మెహిదిపట్నం, శాంతినగర్, బజార్‌ఘాట్ నివాసులకు సంతోషప్రదమైన వార్త

మల్లేపల్లి చౌరస్తాలో

11-4-1968 గురువారం రోజు ప్రారంభిస్తూ ఈ సందర్భంలో 3 రోజుల వరకు

ఉలెన్ సిల్క్ సింథెటిక్ వస్త్రాల పైన మాత్రమే సగంరేట్లు తగ్గింపు గలదు

ఫ్యాషన్స్ [రజిస్టర్డ్]

ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

హెడ్ ఆఫీసు, ఫ్యాక్టరీ

43, శోలక్‌పూర్ (ముషీరాబాద్) సికింద్రాబాద్-3

(A.A)

పుష్కలంగా పంటలను పండించుకోండి



వర్తింగ్‌టన్-సింప్సన్ టైప్ DM మోనోబ్లాక్ సెంట్రిఫ్యూగల్ పంపులతో

తయారుచేయువారు:

బెస్ట్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

19/15, నార్త్ టేబుల్ రోడ్, మద్రాసు-1.

(పంపు ఫ్యాక్టరీలు: మద్రాసు & బెంగుళూరు)

ఆంధ్ర ప్రదేశ్‌లో మా బ్రాంచులు.

- 27-23-24, గోపాల్ రెడ్డి రోడ్ గవర్నర్ పేట, విజయవాడ-2
- 183/184, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్
- త్రైగ్ కార్నర్, పోర్టు స్ట్రీట్, విశాఖపట్టణం

వసంత్

చల్లనిగాలికి ప్రతివారూ ఎగబడి ఎన్నుకొనేది

వసంత్ ఫ్యాన్ మోత లేకుండా మృదువుగా తిరుగుతూ హాయి కలిగించే విధంగా చల్లని గాలిని వీస్తూ వసంతపు రోజుల నాటి వాతావరణాన్ని కలిగిస్తుంది.

నమూనాలలో కొత్తది; పనిచేయడంలో సాటిలేనిది! వాడినకొద్దీ పొడిమి అయినది

వసంత్ అడిజెస్టింగ్ టేబుల్ ఫ్యాన్‌లకు ఇప్పుడు ఫ్రీ ఓవర్ స్ప్రింగ్ కలదు.



ఉత్పత్తిదారులు:

హావెల్స్ ఎలెక్ట్రికల్స్ (ఇండియా) లిమిటెడ్

పూనా-14

వుదుచ్చేరి, మైసూరు, కేరళ, ఆంధ్రప్రదేశ్‌లు కలుపుకొని మద్రాసుకు డిస్ట్రిబ్యూటర్లు: గిల్లాండర్స్ అర్బుత్‌నాట్ అండ్ కో లి; 3 వార్ట్ టీచ్ రోడ్, మద్రాసు-1.

స్టాకిస్టులు: హైదరాబాద్: ఫ్రెండ్ ఎంటర్ ప్రైజెస్; విజయవాడ: శ్రీదుర్గా ట్రేడర్స్; కడప: సున్నా బ్రదర్స్; గుల్బర్గా: అశోక్ రెడ్డి కిరాణా కార్పొరేషన్; తణుకు: శ్రీ నివాస కార్పొరేషన్; అనంతపురం: రాజు ఏజన్సీస్; కర్నూలు: లైట్ హౌస్.

హానోయ్ ప్రతినిధితో కొసిగిన్ చర్చలు

మాస్కో, ఏప్రిల్ 8 (ఎ.ఎఫ్.పి)
ఇరాన్ పర్యటన కార్యక్రమాన్ని అనుకున్నదానికంటె ముందుగా నే ముగించుకొని సోవియట్ ప్రధాని కొసిగిన్ నిన్న మాస్కోకు తిరిగివచ్చారు.

అమెరికాతో ప్రాథమిక చర్చలు జరపనున్న హానోయ్ ప్రతినిధిని కలుసుకోవడంకోసం ఆయన ఒకరోజుముందుగానే మాస్కోకు తిరిగి వచ్చారనివడం తులు ప్రచారంలో ఉన్నాయి.

పెకింగ్‌లో చైనీస్ నాయకులతో చర్చలు జరిపిన అనంతరం హో చి మిన్ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడికివచ్చారు.

ప్రేలుడు సంఘటనలో మృతుల సంఖ్య 25 వరకు పెరుగుదల

రిచ్‌మండ్, ఏప్రిల్ 8 (రాయిటర్)
రిచ్‌మండ్ పట్టణంలోని ఒక ముఖ్య వీధిలో సంభవించిన ప్రేలుడుసంఘటనలో ఘటనలో మరణించినవారి సంఖ్య 25కు వరకు పెరిగింది.

40 మందిజాడ ఇంకా తెలియలేదు. కూలిపోయిన భవనాల శిథిలాలను బుల్ డోజర్ యంత్రాల సహాయంతో తొలగిస్తున్నారు.

అగ్నిమాపక సిబ్బంది నిన్నరాత్రి పగలుకూడా కష్టించి మంటలను ఆర్పే కృషిచేస్తున్నారు.

ఉపరాష్ట్రపతి శ్రీ గిరి రాజమండ్రి రాక

రాజమండ్రి, ఏప్రిల్ 8 (పిటిఐ)
తూర్పుగోదావరి జిల్లాలో మూడు రోజులపాటు పర్యటించడానికిగాను ఉపరాష్ట్రపతి శ్రీవి.వి.గిరి నేడుఇక్కడికి వచ్చారు.

మజాస్సు-హజారా ఎక్స్‌ప్రెస్‌లో ఇక్కడికివచ్చిన శ్రీ గిరికి కలెక్టరు, జిల్లాజడ్జి, పోలీసు సూపరింటెండెంట్, ఇతర ప్రముఖులు స్వాగతమిచ్చారు.

నాసర్‌తో చర్చలు ఫలించినవని జోర్డాన్‌రాజు వ్యాఖ్య

అమ్మాన్, ఏప్రిల్ 8 (ఎ.పి.)
కైరోలో ప్రెసిడెంట్ నాసర్‌తో చర్చలు జరిపి జోర్డాన్‌రాజు హుస్సేన్ నిన్న రాజధానికి తిరిగివచ్చారు. కైరో సమావేశం అన్నివిధాలా విజయవంతమైనదని హుస్సేన్‌రాజు విలేకరులకు చెప్పారు.

కృష్ణా డెల్టాలో 6 లక్షల ఎకరాలకు నీటిసరఫరా

నాగార్జునసాగర్ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ జి. ఏ. నరసింహారావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ ఏప్రిల్ 8

కృష్ణానది డెల్టాప్రాంతానికి నాగార్జునసాగర్ ఆయకట్టులోని కొన్ని ప్రాంతాలకు నీరు సరఫరా చేయడం ద్వారా ఈ సంవత్సరం 60కోట్ల రూపాయలు విలువగల ఆహారధాన్యాలు, వాణిజ్య పంటలు అదనంగా పండించవచ్చునని ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ శ్రీ జి. ఏ. నరసింహారావు నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

కొత్తగా అభివృద్ధి చేసిన నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతాలలో రెండు పంటలకు నీరుసరఫరా చేయడం ద్వారా 4లక్షల టన్నులు కృష్ణా డెల్టాప్రాంతములో రెండవ పంటకు నీరు సరఫరా చేయడం ద్వారా అయిదు ఆరు లక్షల టన్నులు అదనంగా పండించవచ్చునని శ్రీనరసింహారావు చెప్పారు.

నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుండి ఈసారి కృష్ణాడెల్టాప్రాంతంలో 6 లక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయవచ్చునీ, కృష్ణాడెల్టాలో ఇంతవిస్తృతప్రాంతానికి నీరు సరఫరాచేయడం ఇదే తొలిసారి అనీ, లోగడ ఈ ప్రాంతంలో 20 వేల ఎకరాలలో రెండవ పంటకు మాత్రమే కృష్ణనీరు లభించినదని తుంగభద్ర నుండి లభించిన నీటిద్వారా మరో లక్ష ఎకరాలలో రెండవపంట సాగుజరిగినదనీ, తుంగభద్ర నీటిద్వారాగానీ, నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుండి లభించే నీటిద్వారాగానీ రెండేళ్ళక్రితంవరకు మొత్తం మూడులక్షల ఎకరాలభూమిలో మాత్రమే రెండవ పంట సాగుజరిగినదనీ, ఆరులక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయడానికి ఈ సంవత్సరమే తొలిసారిగా అవకాశం కలుగుతున్నదని ఆయన చెప్పారు.

డెల్టా ప్రాంతంలో రైతులు రెండవ పంట వరిసాగు ప్రారంభించేలోగా మధ్యకాలంలో మినుములు, పెసలు పండించవచ్చునీ ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ ఆయకట్టులో ఈ సంవత్సరం అదనంగా 50 వేల ఎకరాలకు నీరు సరఫరా చేయడలచినట్టు ఆయన చెప్పారు. ఈ విధంగా ఎడమ కాల్వ (తెలంగాణ) క్రింద 20 వేల ఎకరాలకు కుడికాల్వ (గుంటూరు జిల్లా) క్రింద 30 వేల ఎకరాల భూమికి ఈ సంవత్సరం అదనంగా నీరు సరఫరాచేస్తామనీ, దీనితో నాగార్జునసాగర్ ఆయకట్టులో నీటి సరఫరా సౌకర్యం లభించే భూమి విస్తీర్ణం 7 లక్షల ఎకరాలకుపెరుగుతుందనీ, ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో లక్ష 25 వేల ఎకరాలకు గుంటూరుజిల్లాలో 5 లక్షల 25 వేల ఎకరాలకు నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుండి నీరు లభిస్తున్నదని ఆయన చెప్పారు.

శాలువలలో నీరువదలిన వెంటనే అనగా జూన్ మొదటివారంలో డెల్టా ప్రాంతంలో వచ్చేపంటకు నీటిసరఫరా ప్రారంభిస్తామని ఆయన చెప్పారు.

తెలంగాణా ప్రాంతంగుండా వెళ్ళే ఎడమ కాల్వ నిర్మాణం పనికి మూసీనది ఒక అవరోధంగా ఉన్నదనీ, వచ్చే సంవత్సరం జూన్ నెలనాటికి మూసీనదిపై అక్విడక్టునిర్మాణం పూర్తవుతుందికాబట్టి ఆ తరువాత ఎడమ కాల్వ నిర్మాణంపని చురుకుగా సాగుతుందని శ్రీనరసింహారావు చెప్పారు.

పాల్టిమోర్‌లో తిరిగి అల్లర్లు

(1వ పేజీ తరువాయి)

గట్టి 5లో నిన్న బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారు.

ప్రెసిడెంట్ జాన్సన్ ఊరేగింపు అగ్రభాగంలో నడిచారు.

న్యూయార్క్ నగరంలో కూడా బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారు. నీగ్రోలపేట అయిన హార్లెమ్‌నుండి ఊరేగింపు బయలుదేరినది. ఊరేగింపు సాగిపోతుండగా కొత్తవారువందలసంఖ్యలో వచ్చి ఊరేగింపులో చేరారు.

"మా (లూథర్) కింగ్ ఎప్పటికీ బతికే వుడే" అనే నినాదంతో కూడిన బ్యాడ్జీలను నీగ్రోలు భుజాలకు కట్టుకున్నారు.

ఊరేగింపులో అనేకమంది శ్వేతజాతీయులుకూడా ఉన్నారు.

డాక్టర్ కింగ్ స్వస్థలమైన అట్లాంటా నగరంలో శోకపరితప్తహృదయులైన వేలాది స్త్రీ పురుషులు నీగ్రోనాయకుని భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. డాక్టర్ కింగ్ భౌతికకాయాన్ని ప్రజల దర్శనార్థం ఉంచిన ప్రదేశంలో జనం బారులు తీర్చి నిలుచున్నారు.

దేశమంతటా వివిధ నగరాలు, పట్టణాలలో ప్రజలు నిన్న ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

సైనికుల తరలింపు

బాల్టిమోర్, పిట్స్‌బర్గ్‌నగరాలలో మళ్ళీ దౌర్జన్యకాండ చెలరేగడంతో గత రాత్రి ఫెడరల్ సైనిక దళాలను హుటా హుటిగా తరలించారు.

బాల్టిమోర్‌లో అల్లర్లను అణచివేయడానికై మేరీలాండ్ గవర్నర్ అభ్యర్థననుపురస్కరించుకొని2వేలమంది సైనికులను అక్కడకు తరలిస్తున్నట్టు వైట్ హౌస్‌నుండి నిన్న ప్రకటన వెలువడింది.

నగరంలో కల్లోలపరిస్థితిని అదుపులో పెట్టడం పోలీసులకు సాధ్యం కాలేదు.

నేషనల్ గార్డ్స్‌దళం, సైనికులు 6 వేలమంది ఇదివరకే నగరంలో గస్తీ తిరుగుతున్నారు.

పెన్సిల్వేనియా గవర్నర్ రేమాండ్ షాఫర్ పిట్స్‌బర్గ్ నగరంలో అత్యవసర పరిస్థితి ఏర్పడినట్టు ప్రకటించారు.

నగరంలో గృహదహనాలు, లూటీ సంఘటనలు మళ్ళీప్రజ్వరిల్లడంతో, నగర పోలీసులు రాష్ట్రపోలీసుదళం, నేషనల్ గార్డ్స్ దళం సహాయం కోసం విజ్ఞప్తి చేసారు.

అమెరికాలో రెండవ పెద్దనగరమైన చికాగోలో పందలాదిమంది నిరాశ్రయులైనారు. రెండురోజులు నిర్విరామంగా కొనసాగిన దౌర్జన్య సంఘటనలలో 9 మంది మరణించారు. అనేక వందలమంది గాయపడ్డారు.

ఇండియానా రాష్ట్రంలోని ఇండియానా పోలిస్ నగరంలో నిన్న ఒక చర్చిలో గుర్తు తెలియని నీగ్రోవ్యక్తి ఆరుగురు వ్యక్తులపై రివాల్వర్ ప్రేల్చగా, వారిలో ముగ్గురు మరణించారు. తక్కినముగ్గురు ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు.

ఆ వ్యక్తిని పోలీసులు కాల్చివేసారని పోలీసులు చెప్పారు.

అలబామా రాష్ట్రంలోని మొబైల్ నగరంలో మేయర్ "అత్యవసర పరిస్థితి"ని ప్రకటించారు.

కర్ఫ్యూ నిబంధనల ఉల్లంఘన, అల్లర్లకు పాల్పడ్డారనే కారణంగా నగరంలో 200 మందిని పోలీసులునిన్న అరెస్టుచేశారు. వారిలో అధికసంఖ్యాకులు నీగ్రోలు.

నగరంలో శనివారంరాత్రి కర్ఫ్యూ అమలులో ఉన్నది.

వాషింగ్టన్ వీధులలో కెన్నెడీ సంచారం

వాషింగ్టన్‌లో దహనకాండకుగురియైన నేల మట్టమై పోయిన భవనాలను తిలకిస్తూ సెనేటర్ రాబర్ట్ కెన్నెడీ నిన్న వీధులలో సంచరించారు.

దేశమంతటా చెలరేగిన జాతికల్లోలాలు జాతిని ఘోరవిత్తులని ఆయన అన్నారు. ఈ అరాచకత్వం, దౌర్జన్యకాండ, రక్తపాతం హర్షణీయం కావు

ఐతేఅమెరికా భూభాగంలో అన్యాయాలు, విచక్షణ కూడా హర్షణీయం కావు అని రాబర్ట్ కెన్నెడీ చెప్పారు.

ముగ్గురిని చంపిన నీగ్రో కాల్చివేత

ఇండియానాపోలిస్ (ఇండియానా)
ఏప్రిల్ 8 (రాయిటర్)
ఒక నీగ్రో వ్యక్తి నిన్న ఇక్కడ కోపావేశంలో ఆరుగురిపై తుపాకి ప్రేల్చగా ముగ్గురు మరణించారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.

పారిపోతుండగా నీగ్రోను పోలీసులు కాల్చివేసారు.

మైసూరు, మహారాష్ట్ర నుండి నోటీసులు రాలేదని వెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 8
కృష్ణా-గోదావరినదీ జలాలసమ్యపై కోర్టుకు వెడతామని తెలిపించిన మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాలలో ఏ ఒకరి వద్దనుండి ఇంతవరకు మన రాష్ట్ర ప్రభుత్వానికి లేఖగానీ నోటీసుగానీ వచ్చిరాలేదని నేడు ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

మధ్యప్రదేశ్ అసెంబ్లీలో ప్రతిపక్షంగా ఉండాలని ప్రజాసోషలిస్టులనిర్ణయం

భోపాల్, ఏప్రిల్ 8 (పిటిఐ)
సంయుక్త విధాయక్‌దళ్ ప్రభుత్వాన్ని ఇక బలపరచరాదని మధ్యప్రదేశ్ ప్రజాసోషలిస్టు పార్టీ నిశ్చయించినది.

ప్రతిపక్షంగా వ్యవహరించడానికి అనుమతించవలసినదిగా పార్టీ జాతీయ కార్యవర్గాన్ని కోరనున్నట్టు రాష్ట్రశాఖ ఆమోదించిన ఒక తీర్మానంలో పేర్కొన్నారు.

పార్టీ కార్యవర్గం నిన్న పది గంటల సేపు సమావేశమైన తర్వాత పైనిర్ణయాన్ని గైకొన్నది.

అధికారపక్షమైన సంయుక్త విధాయక్‌దళాన్ని బలపరచడంఅసాధ్యమైన పరిస్థితులు ఏర్పడినవని తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రతిపక్షంగా వ్యవహరించడానికి వెంటనే అనుమతించాలని పార్టీ జాతీయ కార్యవర్గానికి రాష్ట్రశాఖ విజ్ఞప్తి చేసినది.

కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగాగాని పరోక్షంగాగాని ప్రజాసోషలిస్టుపార్టీ తోడ్పడలేదని పార్టీ ప్రతినిధి ఒకరు స్పష్టం చేసారు.

పి ఎస్.పి పార్లమెంటరీ బోర్డు అధ్యక్షుడు శ్రీ హెచ్. వి. కామత్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

RAHAT MAHAL
ఫోన్ 32647
రేపటి నుండి
MGM & Dr. LAURENTIS PRESENTS
KISS THE GIRLS & MAKE THEM DIE
A COLUMBIA PICTURES RELEASE
TECHNICOLOR
ఆటలు 3-30, 6-30, 9-30
నేడే ఆఖరు రోజు
OUR MAN FLINT

టివోలి
ఏప్రిల్ 12 తేదీన విడుదల
HOTEL
TECHNICOLOR FROM WARNER BROS.
ప్రముఖ తారాగణం
ఆఖరు 3 రోజులు:
"VIVA MARIA"
నేడుమధ్యాహ్నం 3.30 మ్యాట్నీ

అంజలి
రోజు 10-30 గంటలకు
ఉదయం ఆట
వాహినీవారి
గుణసుందరి కథ
(సరికొత్త కాపీ)
రేలంగి, శివరావు
దర్శకత్వం: బి. ఎస్. రెడ్డి
రేట్లు: రు. 0-60, 1-00, 1-40, 1-80
12-4-68 నుంచి: ప్రచండభైరవి

మంగళ, బుధ, గురువారములు
ఉదయం 11-00 గంటలకు
జమీందారు
(తెలుగు)
తా: ఎ. నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, కృష్ణకుమారి, వగైరా
రాజేశ్వర్ -సికింద్రాబాద్

8వ సంయుక్త వారం!
హృదయాలకరగించే అత్యుత్తమచిత్రం
సినీ అడ్వాన్స్
పి. ఎస్. వి. ఫిల్మ్స్ వారి
ఆద్మి
(ఈస్ట్‌మన్ కలర్)

దిలీప్‌కుమార్, వహీదా రెహమాన్, మనోజ్‌కుమార్, నిమి, మోహన్ చోటి, ఉల్లాస్, అగా, ప్రాణ్
దర్శకత్వం: ఎ భీమ్‌సింగ్ సంగీతం: నౌషాద్
ప్యాలెస్ హైద్రాబాద్ ఆషా హైద్రాబాద్
ప్రకాష్ హైద్రాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆటల సమయాలు: 3-00, 6-15, 9-30
అప్సర బారంగాబాద్ తీరందాజ్ గుల్బర్గా
శారద-బాంబేడ్
— విజయ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!



వీరాంజనేయ
సాగర్ హైదరాబాద్ రాయల్ హైదరాబాద్ నటరాజ్ సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు: ఉ. 2.00, 6.00, 9.30
లక్ష్మి వరంగల్ శ్రీనివాస్ మహల్ ఖమ్మంమెట్

6వ సంయుక్త వారం!
అన్నదమ్ముల అనుబంధాన్ని అద్వితీయమైన పవిత్రామబంధంగా చిత్రించిన అసమానపాంఘిక చిత్రం

ఆలం ఆర్ట్స్ వారి తల్లి ప్రేమ
పద్మశ్రీ ఎన్. టి. రామారావు, సావిత్రి, రామమోహన్, కాంచన, నాగభూషణం, భాయాదేవి
ఆఖరు 3 రోజులు
దీపక్ హైదరాబాద్ చిత్రాణి సికింద్రాబాద్
రోజూ ఆటలు: 2-30, 6-00, 9-30.
సరోజ్ -వరంగల్ —పూర్ణా రిలీజ్

నేడే చూడండి! నేడే చూడండి!!
కొద్దిరోజులు మాత్రమే
డి. ఎస్. ఆర్. ప్రొడక్షన్స్ వారి
"నవయువతి" (తెలుగు)
విద్యార్థులు వెంటనే చూడండి
రవిచందర్, జయలలిత, నగేష్, మనోరమ
నిర్మాత: డి నాగేశ్వరరావు దర్శకత్వం: తిరుముగం

ప్రభాత్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్
రోజు 3 ఆటలు: 2.30, 6.00, 9.30
—మేఘ్ దూత్ మూవీస్ రిలీజ్—

దేశంలో ప్రస్తుత పరిస్థితికి కొంతవరకు రాజకీయవాదులు బాధ్యులు

రెవిన్యూమంత్రి శ్రీవి.బి.రాజు ప్రకటన

మచిలీపట్టణం, ఏప్రిల్ 8 (పిటిఐ)
ప్రజలలో అసంతృప్తి హెచ్చుపెరిగిపోవడానికీ, ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా నైరాశ్యం వ్యాపించడానికీ "కొంతవరకు" రాజకీయవాదులు బాధ్యులని రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీవి.బి.రాజు నిన్న ఇక్కడ అన్నారు

పురపాలకసంఘం ఏర్పాటు చేసిన సన్మానానికి సమాధానమిస్తూ శ్రీరాజు పై విధంగా అన్నారు.

దేశాన్ని చిక్కులోకి తెచ్చినందుకు జీవితకాలంవారు వేటి రాజకీయవాదులను క్షమించబోరని ఆయన అన్నారు.

దేశంలో నిజాయితీ పరులైన పరిపాలనా, సాంకేతిక నిపుణులకు కొరత ఉన్నదని, తత్ఫలితంగా పెక్కు అభివృద్ధి పథకాలు విఫలమౌతున్నవని ఆయన అన్నారు.

తొమ్మిది తెలంగాణా జిల్లాలలోని నీటి సరఫరా పథకాలు పూర్తిగావిఫలం కావడం ఇందుకు ఒక ఉదాహరణగా శ్రీ రాజు పేర్కొన్నారు.

ఇంకా పెక్కు పథకాలునిష్ప్రయోజనమైనవన్నారు. ఇందుకు బాధ్యతను అధికారులలో ఉన్నవారు వహించవలసి వస్తున్నదని శ్రీ రాజు అన్నారు.

నగరంలో నేడు

సీతాఫలమండీలో బాల భక్త భజన సమాజం కార్యాలయంవద్ద రాత్రి 8 గంటలకు శ్రీ పెంకటేశ్వర్లు భాగవతారుచే "బల రామాంజనేయ యుద్ధం" హరికథా కాలక్షేపం. రాష్ట్ర రహదార్ల శాఖామంత్రులు శ్రీ జె. వి. నరసింగరావు అధ్యక్షత వహిస్తారు.

* * *

సికింద్రాబాద్ అంజలీ టాకీసువద్ద శ్రీ రామనవమి ఉత్సవాల సందర్భంగా ఉదయం 7 గంటలకు వేదపారాయణము 8 గంటలకు అభిషేకము, సాయంత్రం 6 గంటలకు శ్రీ నాగరాజు సుబ్బారావు బృందం కాలక్షేపము. రాత్రి 9 గంటలకు శ్రీ మోటుగు చక్రపాణి భీమార్జున గర్వభంగం అనే హరికథా కాలక్షేపం.

* * *

అఖిల భారత తెలుగు రచయితల మహాసభల కమిటీ ఆధ్వర్యంలో రచయితల సాహిత్యాభిమానుల సమావేశం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ హాలులో రవీంద్ర భారతి వద్ద ఈరోజు సాయంత్రము 5-45 గంటలకు జరుగుతుంది శ్రీ డి. సంజీవయ్య అధ్యక్షత వహిస్తారు.

* * *

నవ్య సాహితీ సమితి ఆధ్వర్యంలో సాయంత్రము 7 గంటలకు సాహిత్య అకాడమీ హాలులో శ్రీ డి. సంజీవయ్య సమితి ప్రచురణ శ్రీ టి. రామచంద్రం వారిక నవలిక "అంతర్వాహిని" ఆవిష్కరిస్తారు.

"కీస్ హైస్కూల్‌లోనేడు తోలుబొమ్మలాట" ప్రదర్శన

సికింద్రాబాద్, ఏప్రిల్ 8
కీస్ హైస్కూళ్లు ఆవరణలో నిర్వహించబడుతున్న శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంలో రామకథా గానములు, శాస్త్రీయ సంగీత సభలు జరుగుతున్నవి ఈ సందర్భంలో ఈనెల 9వ తేదీ కాచీగూడకు చెందిన ఎమ్. వి. రమణమూర్తి బృందం తోలు బొమ్మలాట ప్రదర్శించనున్నారు. "సీతాస్వయంవరం" అను పౌరాణిక నాటకం "ఆల్ నైట్ సైలెంట్ మాస్టర్" అను సాంఘిక నాటకము ప్రదర్శించనున్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ జి. ఏ. నరసింహారావు ప్రకటన

(1వ పేజీ తరువాయి)

కృష్ణా డెల్టాలో 6 లక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయవచ్చునీ, కృష్ణాడెల్టాలో ఇంతవిస్తృతప్రాంతానికి నీరు సరఫరాచేయడం ఇదే తొలిసారి అనీ, లోగడ ఈ ప్రాంతంలో 20 వేల ఎకరాలలో రెండవ పంటకు మాత్రమే కృష్ణనీరు లభించినదనీ తుంగభద్ర నుండి లభించిన నీటిద్వారా మరో లక్ష ఎకరాలలో రెండవపంట సాగుజరిగినదనీ, తుంగభద్ర నీటిద్వారాగానీ, నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుండి లభించే నీటిద్వారాగానీ రెండేళ్ళక్రితంవరకు మొత్తం మూడులక్షల ఎకరాలభూమిలో మాత్రమే రెండవ పంట సాగుజరిగినదనీ, ఆరులక్షల ఎకరాలకు నీరు సరఫరా చేయడానికి ఈ సంవత్సరమే తొలిసారిగా అవకాశం కలుగుతున్నదని ఆయన చెప్పారు.

డెల్టా ప్రాంతంలో రైతులు రెండవ పంట వరిసాగు ప్రారంభించేలోగా మధ్యకాలంలో మినుములు, పెసలు పండించవచ్చునీ ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ ఆయకట్టులో ఈ సంవత్సరం అదనంగా 50 వేల ఎకరాలకు నీరు సరఫరా చేయదలచినట్టు ఆయన చెప్పారు. ఈ విధంగా ఎడమ కాల్వ (తెలంగాణ) క్రింద 20 వేల ఎకరాలకు కుడికాల్వ (గుంటూరు జిల్లా) క్రింద 30 వేల ఎకరాల భూమికి ఈ సంవత్సరం అదనంగా నీరు సరఫరాచేస్తామనీ, దీనితో నాగార్జునసాగర్ ఆయకట్టులో నీటి సరఫరా సౌకర్యం లభించే భూమి విస్తీర్ణం 7 లక్షల ఎకరాలకుపెరుగుతుందనీ, ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో లక్ష 25 వేల ఎకరాలకు గుంటూరుజిల్లాలో 5 లక్షల 25 వేల ఎకరాలకు నాగార్జునసాగర్

12-4-68 శుక్రవారం ఉదయం 11 గంటల ఆటతో విడుదల
హాస్య, శృంగార, సమ్మిళితమైన వినూత్న వినోదాత్మక సాంఘిక చిత్రం



గౌరి ఆర్ట్ ఫిల్మ్స్ సమర్పించు
పూర్ణా రిలీజ్
నర్తకి ఎక్స్‌ప్రెస్
నిర్వహణ: కె. భావనారాయణ దర్శకత్వం: M. కృష్ణన్
NAVRANG
నిర్మాత: వై. వి. రావు స్క్రీన్‌ప్లే: ఎస్. భావనారాయణరావు సంగీత: సత్యం దర్శకత్వం: ఎమ్. కృష్ణన్
కృష్ణ, గుమ్మడి, బాలయ్య, రాజబాబు, కొట్టారక్కర్, ఎఫ్.ఆర్. రమేష్, రావికొండలరావు, విజయనిర్మల, విజయలలిత, జ్యోతిలక్ష్మి
కమల -హైద్రాబాద్ లిబర్టీ-హైద్రాబాద్ మనోహర్ -సికింద్రాబాద్
ఏప్రిల్ 14 ఆదివారం వరకు రోజూ 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30
సరోజ్ -వరంగల్ పూర్ణా రిలీజ్

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors of the Daily Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal L.M. E. E. Editor: Gora Sastry.